RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైలీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

సంపుటి : 18
సంచిక : 158
Vol : 18
Issue : 158

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, బుధవారం 19 ఆగస్టు 2026
Warangal, Wednesday 19 August 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

WANTED
పీపుల్స్ డైలీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

www.epaper.peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts



సంపుటి : 18 | సంచిక : 158 | Vol : 18 | Issue : 158

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, బుధవారం 19 ఆగస్టు 2026
Warangal, Wednesday 19 August 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00





WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859



www.epaper.
peoplesdairynews.com

www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts




## స్వతంత్ర విచారణ జరిపించండి

- సీజేపీ ఆందోళనపై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు
- హైపవర్ కమిటీతో విచారణ చేపట్టండి
- రంగంలోకి మాజీ జడ్జి, మాజీ సీబీఐ ఛీఫ్..!
- కమిటీ సిఫార్సుల ఆధారంగా చర్యలు
- నేరచరిత్ర లేనివారిపై కేసులు ఎత్తేయొచ్చు

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** జంతర్ మంతర్ సహా ఢిల్లీలో జరిగిన నిరసనలపై స్వతంత్ర విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. ఇవాళ ఢిల్లీలో విద్యార్థుల నిరసనలు, పోలీసుల బల ప్రయోగంపై దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు.. ఈ మేరకు తుది అంచనాకు రావడానికి సీబీఐ మాజీ డైరెక్టర్, మాజీ న్యాయమూర్తితో కూడిన కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని నిర్ణయించింది. దీంతో ఇన్నాళ్లూ ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై కేసులు ఉండవని కేంద్రం ఇచ్చిన హామీ ప్రమాదంలో పడింది.

జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు నిర్వహించిన నిరసనల వల్ల తలెత్తిన సమస్యలు, ఆరోపణలను పరిశీలించడానికి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు (మిగతా 7లో...)



## ఉరి విధానమే ప్రామాణికం

- మరణశిక్షకు ఉరితీసే పద్ధతే రాజ్యాంగబద్ధం
- విషపు ఇంజెక్షన్‌కు నో
- తక్కువ నొప్పితో కూడిన ప్రత్యామ్నాయాల పిటిషన్ కొట్టివేత
- ప్రత్యామ్నాయాలపై కమిటీ వేసే స్వేచ్ఛ కేంద్రానిదే
- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** మరణశిక్ష పడిన దోషులకు ఉరిశిక్ష వేస్తూ.. ఆ శిక్షను అమలు చేస్తోంది మన దేశం. అయితే ఈ పద్ధతి రాజ్యాంగబద్ధమైనదే అయినప్పటికీ.. దీనికి ప్రత్యామ్నాయంగా తక్కువ నొప్పితో కూడిన విషపు ఇంజెక్షన్ లేదా ఇతర ఆధునిక మార్గాలను ప్రవేశ పెట్టాలని కోరుతూ సుప్రీం కోర్టులో ఓ పిటిషన్ దాఖలు అయింది. దాన్ని విచారించిన న్యాయస్థానం.. ఉరిశిక్షే రాజ్యాంగ బద్ధమైనదని చెబుతూ.. సదరు పిటిషన్‌ను కొట్టివేసింది. ప్రస్తుతానికి దేశంలో మరణశిక్ష అమలుకు ఉరిశిక్షే ప్రామాణిక పద్ధతిగా కొనసాగుతుందని స్పష్టం చేసింది.

జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. మరణశిక్ష పడిన ఖైదీకి తక్కువ నొప్పి కలిగిస్తూ, వారి గౌరవానికి భంగం కలగకుండా చూసేందుకు ఉరిశిక్షకు బదులుగా (మిగతా 7లో...)

## భూమి లేనివారికి ఎకరం భూమి

- అధికారంలోకి రాగానే పంపిణీచేస్తాం
- 'భూ లక్ష్మి పథకం' ప్రకటించిన కల్వకుంట్ల కవిత
- పేదల భూములు లాక్కుంటే చూస్తూ ఊరుకోం
- రేవంత్‌రెడ్డి భూమిని వాణిజ్య లావాదేవీగా చూస్తున్నారు



**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణలో తెలంగాణ రక్షణ సేన పార్టీ (టీఆర్ఎస్) అధికారంలోకి వస్తే భూమి లేని నిరుపేదలకు కుటుంబానికి ఎకరం చొప్పున భూమి పంపిణీ చేస్తామని ఆ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రకటించారు. 'భూ లక్ష్మి పథకం' పేరుతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని టీఆర్ఎస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కవిత.. పేదలు, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు భూమి ఎంతో కీలకమని పేర్కొన్నారు. అన్యాక్రాంతమైన భూములతోపాటు.. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములను సేకరించి నిరుపేదలకు పంపిణీ చేయాలని (మిగతా 7లో...)

## 8 మంది కూలీలు మృతి



- ప్రాణం తీసిన బతుకుదెరువు...
- మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
- 32 మందికి తీవ్ర గాయాలు...?


**పీపుల్స్‌డైరీ-భిండ్ (మధ్యప్రదేశ్) :** మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భిండ్ జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కూలీలు మృతి చెందగా, మరో 32 మంది తీవ్రంగా గాయపడ్డారు. భింద్-గ్వాలియర్ జాతీయ రహదారిపై ఛిమ్కా గ్రామ సమీపంలో అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు ఒంటి గంట సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరీ (మిగతా 7లో...)

## వృద్ధులపై గ్లోబల్ వార్మింగ్ ఎఫెక్ట్

- భారత్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లకు ముప్పు
- 3 డిగ్రీలకన్నా ఎక్కువకు చేరితే ప్రమాదం

**పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ :** ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ వృద్ధులపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని తాజా అధ్యయనం హెచ్చరించింది. గ్లోబల్ వార్మింగ్ 3 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువకు చేరితే భారత్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలోని వృద్ధులు పగలు, రాత్రి అనే తేడా లేకుండా వరుసగా మూడు నెలల వరకు ప్రమాదకరమైన వేడిని ఎదుర్కొనే అవకాశం ఉందని The Lancet Planetary Healthలో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది. ప్రపంచంలోని వృద్ధ జనాభాలో సుమారు 73 శాతం ఈ నాలుగు దేశాల్లోనే ఉన్న నేపథ్యంలో ఈ అంచనాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.

గ్లోబల్ ఉష్ణోగ్రతలు 3 డిగ్రీ సెల్సియస్ పెరిగితే భారత్‌లో సగానికి (మిగతా 7లో...)





## భగ్గుమన్న బీఆర్ఎస్

- అర్ధరాత్రి పెద్ది విగ్రహం కూల్చివేతపై హైటెన్షన్
- నర్సంపేటలో పొలిటికల్ హీట్...
- పెద్ది సుదర్శన్‌రెడ్డి అభిమానుల ఆగ్రహం...
- కీలక నేతల హౌస్ అరెస్ట్‌లు...

**పీపుల్స్‌డైరీ-నర్సంపేట :** నర్సంపేట నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం తీవ్ర ఉద్రిక్తంగా మారింది. బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అర్ధరాత్రి వేళ మున్సిపల్, అధికారులు కూల్చివేయడంతో స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనను నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు పలు చోట్ల ధర్నాలు, ఆందోళనలు చేపట్టారు.



**అర్ధరాత్రి అరెస్టులు , నిరసనలు:**

విగ్రహ కూల్చివేత వార్త తెలియగానే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నించారు. అయితే, అప్రమత్తమైన పోలీసులు ముందస్తు చర్యగా అర్ధరాత్రి వేళ పలువురు కీలక బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరికి వ్యతిరేకంగా, "కాంగ్రెస్ గుండాయిజం నశించాలి" అని నినాదాలు చేస్తూ నర్సంపేట నియోజకవర్గంలోని గ్రామాలు, మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. పలు ప్రాంతాల్లో స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే (మిగతా 7లో...)



## ఎవరు అసలు... ఎవరు నకిలీ?

- పైడిపల్లి శివారులో కబ్జాల భాగోతం
- కోట్ల రూపాయల భూమి స్వాహా చేసిన ఘనులు!?
- సర్వే నంబర్ 707లో సరైన పత్రాలు లేక తడబాటు
- భూమి నాదంటే నాదంటూ ప్రహరీ కూల్చివేత.. రేకులు పాతిన వైనం
- నిర్మాణం చేపట్టిన వారిపై పోలీసులకు ఫిర్యాదు
- రిజిస్ట్రేషన్ పత్రాలకు ససేమిరా అంటున్న కబ్జాదారు
- మధ్యవర్తుల ఆరాటంతో దౌర్జన్యాలకు దిగుతున్న వైనం
- కానరాని భూ యజమానులు... దళారుల చేతిలో ఇరకాటం
- రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉందంటూ ఒకరు...
- డాక్యుమెంట్ లేక మరో యజమాని గొడవ
- అసలు యాజమాని ఎవరు అనేది ప్రశ్నార్థకం?

పూర్తి వివరాలు : వచ్చే సంచికలో...

# పోలీసులు ప్రజలకు స్నేహపూర్వకంగా, పారదర్శకంగా సేవలు అందించాలి

- వార్షిక తనిఖీల్లో భాగంగా రేగొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ
- పెండింగ్ కేసులు, సీసీ టి ఎన్ ఎస్, బ్లూ కోల్ట్ డ సీసీ కెమెరాల పనితీరుపై సమీక్ష
- "ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నిస్పాక్షికంగా సేవలు అందించాలి"
- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,



**రేగొండ ఆగస్టు 18 పీపుల్స్ డైరీ..** భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ వార్షిక తనిఖీల్లో భాగంగా రేగొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీకి సిబ్బంది గౌరవ వందనం సమర్పించగా, అనంతరం వన మహోత్సవంలో భాగంగా స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటారు. స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధి నిర్వహణతో పాటు పెండింగ్ కేసులు, సీసీ టి ఎన్ ఎస్ నమోదు, బ్లూ కోల్ట్ వాహనాల స్పందన, సీసీ కెమెరాల పనితీరును ఎస్పీ సమీక్షించారు. స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని, లోపాలు ఉన్న కెమెరాలను వెంటనే మరమ్మతు చేయించాలని అధికారులను ఆదేశించారు. రిసెప్షన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు సి సి టి ఎన్ ఎస్ లో నవీకరించాలని సూచించారు. రౌడీ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, ప్రజలకు స్నేహపూర్వకంగా, పారదర్శకంగా సేవలు అందించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సంపత్ రావు, ఘనపూర్ సీఐ కర్ణాకర్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# నిజాలు చెప్పకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోండి

### మండల పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి

**వీణవంక ఆగస్టు 18 ( పీపుల్స్ డైరీ):** మండలకేంద్రం లో విలేకరుల సమావేశం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై కోర్టులో కొనసాగుతున్న న్యాయ ప్రక్రియను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రుద్దడం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ దుష్ప్రచారం తప్ప మరొకటి కాదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి విమర్శించారు. కోర్టులో కేసు ఉన్నప్పుడు ప్రభుత్వం న్యాయస్థానంలో తన వాదనను సమర్థంగా వినిపించాల్సి ఉంటుందని, అయితే న్యాయ ప్రక్రియను రాజకీయంగా వక్రీకరించి పేద ఆడబిడ్డలను భయపెట్టడం, ప్రజలను రెచ్చగొట్టడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. గత బీఆర్ఎస్ పాలనలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాల అమలులో రాజకీయ జోక్యం, జాప్యం, అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆరోపించారు. లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరిగిన పరిస్థితులు ప్రజలకు ఇంకా గుర్తున్నాయని అన్నారు. సంక్షేమ పథకాలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారులకు వేగంగా చెక్కులు అందిస్తూ సంక్షేమ పథకాలను ప్రజల గడపకు చేర్చేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ మార్పును హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు స్వయంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నాయకులకు అసహనం పేదల సంక్షేమం పేరుతో రాజకీయాలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాదని, పేదల కోసం నిజాయితీగా పనిచేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రఘుపాల్ రెడ్డి అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో వొడితల ప్రణవ్ బాబు నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నాయకులు అసహనానికి గురవుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల



ఫోరమ్ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ మాజీ సర్పంచులు గంగాడి తిరుపతిరెడ్డి పంజాల సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

- బహుజన బాంధవ్యుడు,
- పీడిత జనాల ఆరాధ్యుడు-శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**కోహెడ ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతినిపురస్కరించుకొని హుస్నాబాద్ నియోజక వర్గం కోహెడ మండలం శనిగరం గ్రామంలో గౌడ సంఘము ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో గౌడ నాయకులు, బలహీన వర్గాల ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి పాపన్న చిత్ర పటానికి పూలమాల ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్, బిసి సంక్షేమ సంఘము రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాట్లాడుతూ గోల్కొండ కోటపై తెలంగాణ జెండా ఎగరవేసిన ధీరుడుమొగల్ సింహాసనాన్ని సవాలు చేసిన వీరుడు తెలంగాణ వీర శివాజీ సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. బహుజన సమాజానికి సేవ



చేయాలనే కాంక్షతో! 12 మంది సైన్యంతో మొఘల్ సైన్యాన్ని ఓడించి, గోల్కొండకోట ఔరంగజేబు సేనలు పారిపోయేలా చేసి, గోల్కొండ నుంచి దాదాపు ఏడాది ఏలుబడి సాగించి, తన సొంత స్థానం ఖిలేషాపురం లో కొత్త గా కోటను కట్టి,కాకతీయులనే కట్టడి చేసి, భువనగిరి, హుస్నాబాద్ ప్రాంతాలను తన పాలనలోకి తెచ్చిన సాహసిబహుజన రాజ్యాధికారపితామహులు 350 సంవత్సారాల క్రితమే పెత్తందార్లు పై యుద్ధం ప్రకటించిన ధిక్కార స్వరం గోల్కొండ కోట పైన మొట్టమొదటి సారి తెలంగాణ ప్రాంత ఔన్నత్యాన్ని చాటి, మన భూమి, మన పాలన, మన ఉనికిని కాపాడిన వీరుడి ఆశయం స్ఫూర్తిని ముందుకు సాగుతాము పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిద్దామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘము నాయకులు తాళ్లపల్లి లింగయ్య గౌడ్, రేణికుంట బాలయ్య గౌడ్,బండి కనుకయ్య గౌడ్, తాళ్లపల్లి (ఒళ్ళలా)శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి సంపత్ గౌడ్,రేణికుంట లింగం గౌడ్, రేణికుంట శ్రీనివాస్ గౌడ్, బండి రవీందర్ గౌడ్,గొల్లపల్లి స్వామి గౌడ్,గొట్లమిట్ల అనిల్ గౌడ్,బండి యాదగిరి గౌడ్ బహుజన నాయకులు చింతల యాదగిరి, కాసవేణి శ్రీనివాస్ యాదవ్,కుమ్మరి శ్రీనివాస్, కుమ్మరి లింగయ్య, చాకలి లక్ష్మయ్య, ఆవుసుల కనుకయ్య, బట్టు కరుణసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్య స్థాపన కోసం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న

- ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**చిగురుమామిడి,ఆగస్టు 18(పీపుల్స్ డైరీ :):** బహుజన వీరుడు,విప్లవ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి ఉత్సవాలను మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్వాయి పాపన్న విగ్రహానికి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,మాజీ ఎంపీపీ కొత్త వినీత, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ పాల్గొన్ని, మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్య విస్తరణను ఎదిరించి, బహుజన రాజ్య స్థాపన కోసం పోరాడిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సామాన్య కుటుంబంలో జన్మించి తన సమర్థత, వీరత్వంతో కోటలను నిర్మించి పాలన సాగించిన ఆయన చరిత్ర అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. బహుజనుల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరా టం చిరస్మరణీయ- ంమైనదని. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలి అని పేర్కొన్నారు. అణచి వేతకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న గౌడ్ విగ్రహాన్ని మండల కేంద్రంలో ప్రతిష్టించుకు ని,ఆయన జయంతిని జరుపుకోవడం అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు సాంబారి కొమురయ్య చిగురుమామిడి మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్ కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బండారుపల్లి చంద్రన్న గౌడ్ దొంత



కర్ణాకర్ తాళ్లపల్లి రాములు గౌడ్ బుర్ర సదానందం బండారు పెల్లి వెంకటేష్ సంపత్ శ్రీను బండి రాజయ్య పశ్చిమట్ల ఎల్లయ్య లింగం నోముల పర్శరాములు బూరుగు రాజమౌళి గౌడ్ పొన్నాం భాస్కర్ కాకేర్ల రాజు బి చిన్న శ్రీను వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు,గీత కార్మిక సంఘం నాయకులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# క్వారీ యాజమాన్యం తాత్కాలిక రోడ్లు మరమ్మతులు చేపించాలి

- పోతిరెడ్డి పల్లి ఇసుక క్వారీ లో దర్న కు కూర్చున్న మాజీ సర్పంచ్ సతీష్
- ఇసుక లారీల తో రోడ్లు ధ్వంసం

**వీణవంక ఆగస్టు 18( పీపుల్స్ డైరీ :)** పోతిరెడ్డి పల్లి క్వారీ నుంచి నిత్యం వీణవంక మండలం జిల్లా కేంద్రం కరీంనగర్ కి వందలాది ప్రజలు ప్రయాణం చేస్తుంటారు కానీ వారి ప్రయాణం యమలోక ప్రయాణంగా మారింది. మానేరు వాగు నుండి క్వారీ యాజమాన్యం నిత్యం వందల సంఖ్యలో లారీలలో ఇసుక వ్యాపారం సాగుతున్న క్రమంలో కనీసం మోటార్ సైకిల్ నడవలేని స్థితిలో రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది 2రోజుల క్రితం ఒక ఫ్యామిలీ ఇద్దరి పిల్లలతో మోటార్ సైకిల్ పైన రెడ్డిపల్లి వెళ్తున్న క్రమంలో రోడ్డుపైన గుంతలో పడి తీవ్రంగా గాయపడడం



జరిగింది. కావున క్వారీ యాజమాన్యం తాత్కాలిక రోడ్డు మరమ్మతులను చేసి తర్వాత ఇసుక వ్యాపారం చేసుకోవాలని పోతిరెడ్డిపల్లి ప్రజలు కోరుతూన్నారు. మాజీ సర్పంచ్ పంజాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్లు మధుకర్,సమ్మయ్య, ఉప సర్పంచ్ రాపర్తి సంధ్య, గౌడ సంఘం నాయకులు రాపర్తి సతీష్,తాళ్ళపల్లి శ్రీనివాస్, తాళ్ళపల్లి రాజు ,రాపర్తి కొండల్, పంజాల రవి,రాపర్తి శ్రీనివాస్, చేపూరి రాజు,బిక్షపతి,మునిగల రాజు పానుగంటి రాజు, వార్డు సభ్యులు శ్రీధర్ రెడ్డి శ్రీకాంత్ ఐలయ్య, మల్లేష్ రవి,సూర్యం తదితరులు క్వారీలో ధర్నాకు దిగారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి



**ఆళ్ళపల్లి ఆగస్టు 18(పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు గౌడ సంఘం సభ్యులు బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం, గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకన్న గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జెండా ఆవిష్కరించి. పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మర్కోడు గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకన్న గౌడ్ ఉపాధ్యక్షులు యాసారపు బాబు మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు రాజకీయ,సామాజిక సమానత్వం కోసం సర్దార్ సర్వాయి పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు అణగారిన వర్గాల మధ్య నుంచి ఎదిగి,వారినే తన పోరాట శక్తిగా మలుచుకొని తెలంగాణ నేలపై స్వీయపాలనకు పునాది వేసిన అసాధారణ ప్రజాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వారు అన్నారు,. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు గౌడ సంఘం యూత్ గ్రామంలోని గౌడ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ముల్కనూర్ గ్రామ పంచాయతీ చర్యలు



**భీమదేవరపల్లి, ఆగస్టు 18, (పీపుల్స్ డైరీ ) :** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో దోమల నివారణ చర్యలు చేపట్టారు. మంగళవారం గ్రామంలోని పలు వీధుల్లో దోమల నివారణ మందును స్ప్రే చేశారు. వర్షాకాలం నేపథ్యంలో దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉండటంతో ముందస్తు జాగ్రత్తగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పంచాయతీ సిబ్బంది తెలిపారు. గ్రామంలోని నివాస ప్రాంతాలు, వీధులు, దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్న ప్రాంతాల్లో మందును పిచికారీ చేశారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టేందుకు పంచాయతీ చేపట్టిన ఈ చర్యలపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# పాపన్న గౌడ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

### ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**వీణవంక అగస్ట్ 18( పీపుల్స్ డైరీ ) :** మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుఅనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలకు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం తిప్పని సమ్మయ్య గౌడ్ మండల అధ్యక్షులు పైడిమల శ్రీనివాసు గౌడ్ ప్రధాన కార్యదర్శి బుర్ర రామస్వామి గౌడ్ కోశాధికారి పల్లె రాయమల్లు గౌడ్ గౌరవాధ్యక్షులు జిల్లా కార్యవర్గము మండల కార్యవర్గము నల్లగోని రాజారాం గౌడ్ చేపూరి మొగిలి, నల్లగోని రమేష్ గౌడ్ బొంగోని ఎల్లయ్య గౌడ్, మ్యాడగొని మొగిలి , మ్యాడగోని గౌడ్ శ్రీనివాస్, గట్టు స్వామి గౌడ్ గట్టు మదు , నల్లగోని కొండల్, సమ్మయ్య చిరంజీవి రవి రాజు నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సైదాపూర్ ఆగస్టు 18 ( పీపుల్స్ డైరీ ) :** గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించాలని కోరుతూ 'తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ డ వర్కర్స్ యూనియన్' (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో ఎంపీడీవో భూక్యా యాదగిరికి వినతిపత్రం అందజేశారు. యూనియన్ మండల అధ్యక్షుడు మొలుగూరి ప్రేమ్‌కుమార్, తలగంప రాములు తదితరులు పాల్గొని అధికారులకు వినతిని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రతకు, ప్రజారోగ్య పరిరక్షణకు అహర్నిశలు శ్రమిస్తున్న పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కరవైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పంచాయతీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని, 2వ పీఆర్సీ వర్తింపజేసి కనీస వేతనం రూ. 26,000గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. జీవో నెం. 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, ముఖ్యమంత్రి హామీ మేరకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు కాని కార్మికుల వివరాలను నమోదు చేయడంతో పాటు అక్రమ తొలగింపులపై చర్యలు చేపట్టాలని, అర్హులైన కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.



# శ్రీ సత్య సాయి సదన్ ఆశ్రమానికి టెలివిజన్ వితరణ.



**జమ్మికుంట ఆగస్టు 18 పీపుల్స్ డైరీ.** జమ్మికుంట పట్టణములోని మారుతి నగర్ లో గల శ్రీ సత్య సాయి సదన్ ఆశ్రమానికి, దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధి క్రమంలో భాగంగా, ఎన్నో వస్తువులను వితరణ చేస్తూ,చేయిస్తూ వస్తున్న శ్రీ జడల భాస్కర రావు అమెరికాలో ఉన్న తన సహోదరుడు శ్రీ జడల రవికుమార్, శ్రీ రేఖ పుణ్య దంపతుల ఆర్థిక సహకారంతో సాయి సదన్ ఆశ్రమానికి 75 వేల రూపాయల విలువగల టెలివిజన్ ను వితరణ చేశారు. దివ్యాంగ విద్యార్థుల మనోవికాసానికి, వారి ఆనందానికి, వారి సంతోషానికి ఈ టెలివిజన్ ఎంతగానో ఉపయోగపడుతుందని, జడల వారి సహకారం మరువలేనిదని, ఎన్నో సహాయ, సహకారాలు అందిస్తూ వస్తున్న శ్రీ జడల వారి కుటుంబ సభ్యులందరికీ పేరు,పేరునా మా మానసిక దివ్యంగ విద్యార్థుల తల్లితండ్రుల సంఘం తరఫున,హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ సూత్రపు బుచ్చి రాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ సిబ్బంది శ్రీ జల భాస్కర్ రావు ని సన్మానించినారు. ఆశ్రమంలో కొత్తగా నిర్మాణం అవుతున్న శ్రీ రామలింగేశ్వర ఆలయాన్ని పరిశీలించి, పరమశివుని వద్ద నందీశ్వరుని వద్ద జడల భాస్కరరావు పూజ నిర్వహించార.

# గంటూరుపల్లికి బస్సు సౌకర్యం

## పాలాభిషేకంతో గ్రామస్థుల కృతజ్ఞతలు



**హసన్‌పర్తి, ఆగస్ట్ 18 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని గంటూరుపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కృషితో బస్సు సౌకర్యం ప్రారంభమైన సందర్భంగా గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేణిగుంట అశోక్, మాజీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, ఆత్మకూర్ బ్లాక్ అధ్యక్షుడు తంగళ్లపల్లి తిరుపతి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి చాణిక్యరెడ్డి, నాయకులు పాకాల సతీష్, రాంరెడ్డి, కిరణ్‌రెడ్డి, ఇనుగాల సురేందర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి పప్పు తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మహిళలు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.గ్రామ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు సర్పంచ్, హనుమకొండ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చల్ల రాకేష్‌రెడ్డి గ్రామస్థుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే గండ్ర ను కలిసిన రేగొండ ప్రెస్ క్లబ్ కమిటీ

## ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సహకరించాలి-వినతి పత్రం సమర్పించిన కమిటీ



**రేగొండ ఆగస్టు 18 పీపుల్స్ డైరీ..** రేగొండ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం భూపాలపల్లి శాసనసభ్యులు, గండ్ర సత్యనారాయణ రావు ని మర్యాదపూర్వకంగా కలిసరు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని భవన నిర్మాణనికి సహకరించాలని కమిటీ సభ్యులు వినతి పత్రం సమర్పించగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,సానుకూలంగా స్పందించారూ,అలాగే మండల తహసిల్దార్ శ్వేత రావు కు ఫోన్ చేసి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలాన్ని చూడాలని ఆదేశించారు.ప్రెస్ క్లబ్ నిర్మాణం కొరకు తన వంతు పూర్తి కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,సన్మానించారు.భవన నిర్మాణం: ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి సంబంధించిన విషయాలపై చర్చించారు. జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి శ్రీధర్,గౌరవ అధ్యక్షుడు నామాల రమేష్, కోశాధికారి బత్తుల ఆనంద్,ఉపాధ్యక్షులు పల్నాటి రాజు,గన్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి,కార్యదర్శి బోయిని రాజు, కార్యవర్గ సభ్యులు బత్తుల వెంకటేశ్వర్లు బండి సమ్మయ్య వెంగళ రణధీర్ గుర్రం స్వరాజ్ గంగిరేణి రమేష్ బండారి తిరుపతి ప్రవీణ్ గునిగంటి రాకేష్ లు పాల్గొన్నారు ..

# బాల కార్మిక లేని సమాజ నిర్మాణానికి అందరం పాటు పడదాం

- బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్



**భీమదేవరపల్లి ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరభద్ర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ప్రముఖ సంఘ సేవకులు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ దర్శనం చేసుకుని తదనంతరం వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక లేని సమాజ నిర్మాణానికి అందరం పాటు ఆయన పిలుపునిచ్చారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలిద్దామని అన్నారు బాలల హక్కులు పకడ్బందీగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆయన కోరారు. బాలల చే ఎవరైనా పని చేసినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1098కు సమాచారం అందించాలని వారు తెలిపారు బాల్యం చాలా గొప్పదని అన్నారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం అందరం కృషి చేద్దామని ఆయన పేర్కొన్నారు.బడి బిడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన తల్లిదండ్రులు కోరారు బాలల హక్కుల ప్రజావేదిక గత రెండు దశాబ్దాలుగా బాలల హక్కుల కోసం ఎంత గాను రాష్ట్రవ్యాప్తంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఆగస్టు 20 నుండి రాష్ట్రవ్యాప్తంగా మా బాలల హక్కుల ప్రజా వేదిక బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసేందుకు అన్ని జిల్లా కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. బాల కార్మిక లేని సమాజం కోసం అన్ని వర్గాల ప్రజలు ముందడుగు వేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బాల కార్మికులు లేని సమాజం ఏర్పాటాలంటే ముందు బాలకార్మిక వ్యవస్థ నియంత్రణ జరగాలన్నారు. కానీ దురదృష్ట వశాత్తు ఈసంఖ్య పెరుగుతూనే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దానికోసం విద్యా హక్కు చట్టాన్ని ను పూర్తి స్థాయి లో అమలు చేసినప్పుడే అని ఈవ్యవస్థను నిర్మూలించడానికి ఆస్కారం వుంటుందన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అన్నిప్రభుత్వ శాఖల సమన్వయం తో పనిచేయాలని ముఖ్యంగా ప్రజలు స్వచ్ఛంద సంస్థ లు ముందుకి రావాలన్నారు. అలాంటి వారిని గుర్తించి వసతి గృహాల్లో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. అందుకు బాధ్యతగా ప్రతి పౌరుడు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం కంకణ బదులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక బాలల హక్కుల కోసం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాల్య వివాహ నిర్మూలన కోసం రెండు దశాబ్దాలుగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలం కాబట్టి వసతి గృహాలను విద్యార్థులకు దుప్పట్లు దోమతెరలు ప్రత్యేకమైన వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో వేలేరు మాజీ ఉ పసర్పంచి బైరి శ్రీనివాస్ గౌడ్ గౌడ్,జనహక్కుల పోరాట సమితి మోకు దెబ్బ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, బాలల హక్కుల ప్రజా వేదిక సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ పూదరి రవీందర్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ బుర్ర గంగయ్య,హనుమకొండ జిల్లా ఇంచార్జ్ బుర్ర రాజు,బాలల హక్కుల ప్రజా వేదిక జిల్లా నాయకులు బండారు విరస్వామి తదితరులు పాల్గొన్నారు

# పాపన్న గౌడ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**రేగొండ ఆగస్టు 18 పీపుల్స్ డైరీ..** భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం ఒక సామాజిక వర్గానికి మాత్రమే చెందిన నాయకుడు కాదని, తెలంగాణ లో సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహోన్నత యోధుడని పేర్కొన్నారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, ప్రజల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరుడు పాపన్న గౌడ్ అని కొనియా డారు. అణగారిన వర్గాలకు ధైర్యం, ఆత్మవిశ్వాసం కల్పించి, సామాజిక సమానత్వం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే గారు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పున్నం రవి,జిల్లా మార్కెట్ కమిటీ అధ్యక్షులు గుటోజు కిష్టయ్య, కోటంచ ఆలయ చైర్మన్ సంపత్ రావు,పి ఏ సీ ఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు, దమ్మన్న పేట గ్రామ సర్పంచ్ గంజి అరుణ రజనీకాంత్,రేగొండ సర్పంచ్ వారణాసి మౌనిక అజయ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, మేకల బిక్షపతి,బలి శ్రీధర్ గౌడ్,గౌడ్ రమేష్,దాసరి నారాయణ రెడ్డి,బొమ్మ సమ్మయ్య,మచిక సదానందం ,ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నేతలు,పాక్స్ చైర్మన్ ,నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బురదలో నాట్లు వేస్తే రోడ్డు బాగుపడదు.. ప్రజల కష్టాలు తీరవు!

- ఎల్కతుర్తి రహదారి సమస్యపై బీజేపీది రాజకీయ డ్రామా.. వాస్తవాలను ప్రజల ముందు పెడతాం
- ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్

**ఎల్కతుర్తి ఆగస్టు 18( పీపుల్స్ డైరీ ) :** మండలంలోని రహదారి సమస్యను అడ్డం పెట్టుకుని బీజేపీ నాయకులు చేస్తున్న బురద నాట్ల నిరసన ప్రజా సమస్య పరిష్కారం కోసం కాదని, కేవలం రాజకీయ ప్రచారం కోసమేనని ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఎల్కతుర్తి లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముప్పు శ్రీనివాస్ మాట్లాడుతూ "బురదలో నాట్లు వేస్తే రోడ్డు బాగుపడదు.. ఫోటోలు దిగితే ప్రజల కష్టాలు తీరవు" అన్నారు. రహదారి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నప్పటికీ వాటిని పక్కనపెట్టి బీజేపీ నాయకులు రాజకీయ రాద్ధాంతం చేయడం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. "అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్లు" నేషనల్ హైవే పరిధిలో ఉన్న రహదారి సమస్యకు రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ రహదారి నేషనల్ హైవే పరిధిలో ఉన్నప్పుడు సంబంధిత చీఫ్ అధికారులు, కేంద్ర ప్రభుత్వం, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ ఇప్పటివరకు ఏం చేశారో బీజేపీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉందని, కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కొనసాగుతున్నారని గుర్తు చేశారు. "దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు" తమ పరిధిలోని బాధ్యతలను పక్కనపెట్టి రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేయడం ద్వారా సమస్య పరిష్కారం కాదన్నారు. ముందుగా కేంద్ర ప్రభుత్వం, చీఫ్ అధికారులు, తమ ఎంపీని ప్రశ్నించి రహదారి పనులు జరిగేలా చూడాలని సూచించారు.

## ఎల్కతుర్తి అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి

ఎల్కతుర్తి మండల అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ముప్పు శ్రీనివాస్ తెలిపారు. ఎమ్మార్వో కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసి, టెండర్లు పూర్తి చేసి, నిధులు మంజూరు చేయించి, ఏడాది లోపు భవనాన్ని ప్రారంభానికి సిద్ధం చేస్తామని మంత్రి స్వయంగా వేదికపై ప్రజలకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు.అదేవిధంగా ఎల్కతుర్తి సర్కిల్ జంక్షన్ను సుందరీకరించడంతో పాటు, అవసరమైన మౌలిక వసతుల మరియు అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పూర్తిగా పక్కనపెట్టి కేవలం రహదారి సమస్యను చూపిస్తూ బీజేపీ నాయకులు శంకుస్థాపనలు, ఫోటోలు, బురద నాట్లతో రాజకీయ ప్రచారం చేసుకోవడం వారి రాజకీయ డ్రామాకు నిదర్శనం అని మండిపడ్డారు.

## మంత్రి చొరవతో రహదారి సమస్య పరిష్కారానికి చర్యలు

ప్రస్తుత చీఫ్ రహదారి సమస్యపై కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి, సంబంధిత అధికారులతో పాటు కాంట్రాక్టర్‌ను సమన్వయం చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారని తెలిపారు. ప్రభుత్వం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న సమయంలో బీజేపీ నాయకులు బురదలో నాట్లు వేసి ఫోటోలు దిగడం వల్ల ప్రజలకు ఒక్క రూపాయి ప్రయోజనం కూడా ఉండదన్నారు. "ఇంట గెలిచి రచ్చ గెలవాలి" అనే సామెతను బీజేపీ నాయకులు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ముందుగా కేంద్రంలోని తమ ప్రభుత్వాన్ని, తమ ఎంపీని, చీఫ్ అధికారులను ప్రశ్నించి రహదారి సమస్యను పరిష్కరించాలని అన్నారు. బీజేపీ నాయకులు బురదలోకి దిగి నాట్లు వేయడం సులభమే కానీ, ప్రజల సమస్య పరిష్కారం కోసం అధికారుల వద్దకు వెళ్లి నిధులు తీసుకురావడం, పనులు మంజూరు చేయించడం, టెండర్లు పూర్తి చేయించడం, పనులు పూర్తయ్యే వరకు పర్యవేక్షించడం అసలైన ప్రజా నాయకత్వమని ముప్పు శ్రీనివాస్ అన్నారు."పిల్లి కళ్ళుమూసుకుని పాలు తాగుతూ ప్రపంచం తనను చూడడం లేదనుకోవడం" లాగా ఫోటోలు, ప్రచారాలతో ప్రజలకు వాస్తవాలు తెలియకుండా చేయలేరన్నారు. ప్రజలకు కావాల్సింది బురదలో నాట్ల ఫోటోలు కాదని.. మంచి రోడ్లు, సురక్షిత ప్రయాణం, శాశ్వత పరిష్కారం అని స్పష్టం చేశారు. బీజేపీ నాయకులకు నిజంగా ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే ముందుగా ఎంపీ బండి సంజయ్ పనుల లెక్క చెప్పాలి కేంద్ర ప్రభుత్వ బాధ్యతను ప్రశ్నించాలి. చీఫ్ అధికారులను నిలదీయాలి.. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని ముప్పు శ్రీనివాస్ అన్నారు. "చేతకాని వాడు ఇంటి మీద పడి ఏడ్చినట్టు" రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేయడం మానుకోవాలని హితవు పలికారు.



# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహా ఆవిష్కరణకు తరలి వెళ్లిన గీతా కార్మికులు



**ఎల్కతుర్తి ఆగస్టు 18( పీపుల్స్ డైరీ ) :** గోల్కొండ కోటను ఏలిన మహారాజు, బహుజన వీరుడు, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జంక్షన్లో ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘ నాయకులు, గీతాకార్మికులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అణగారిన వర్గాల ఆత్మగౌరవం, హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. సామాజిక అసమాన తలకు వ్యతిరేకంగా పోరాడి బహుజనులలో ఆత్మవిశ్వా సాన్ని నింపిన మహనీయుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేసి, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్ కు సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, కల్లు గీత కార్మిక సంఘం గౌరవ సలహాదారు గొడిశాల యాదగిరి గౌడ్, గౌడ అధ్యక్షుడు గోడిశాల కుమార స్వామి, ఉపాధ్యక్షుడు గోడిశాల రాజేష్, కార్యదర్శి శ్రీపతి సదానందం,గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కల్లు గీత కార్మిక సంఘ సోషల్ మీడియా కన్వీనర్ జనగాని ప్రవీణ్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గోడిశాల రాజయ్య, శ్రీపతి బిక్షపతి గౌడ్, బక్క సమ్మయ్య, కుమారస్వామి ( కేకే ) కొత్తకొండ శ్రీకాంత్,బావు పేట గ్రామ సర్పంచ్ బత్తిని రవీందర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు గోడిశాల సుమన్ గౌడ్,బుర్ర వీరస్వామి, జనగాని సురేష్ గౌడ్, కుర్ర సాంబమూర్తి గౌడ్, గొడిశాల చంద్రమౌళి, మండలంలోని వివిధ గ్రామాల నుండి గీతా కార్మికులు, గీత కార్మిక సంఘం నాయకులు, డైరెక్టర్లు, అధ్యక్షులు ఉపాధ్యక్షులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

బుర్ర శ్రీనివాస్ గౌడ్ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న..!



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) ఆగస్టు 18 :** సామాన్యుడిగా పుట్టి ప్రజా పోరాట యోధుడిగా చరిత్రలో నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను హుస్నాబాద్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం జయంతి సందర్భంగా గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. సామాన్య కల్లుగీత కుటుంబంలో జన్మించిన సర్వాయి పాపన్న నాటి మొగల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన అసమాన యోధుడని కొనియాడారు. మొగల్ చక్రవర్తుల నిరంకుశ పాలనతో పాటు స్థానిక జమీందారులు, జాగీర్దారులు, దేశ్‌ముఖ్‌లు, భూస్వాముల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆయన ప్రారంభించిన పోరాటం క్రమంగా సబ్బండ కులాల పీడిత ప్రజలందరినీ ఏకం చేసిందని తెలిపారు. సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని గెరిల్లా పోరాటాలు చేస్తూ తన స్వస్థలాన్ని రాజధానిగా చేసుకుని పాలన సాగించిన తొలి ప్రజా నాయకుడిగా సర్వాయి పాపన్న చరిత్రలో నిలిచారని గుర్తుచేశారు. ఆయన త్యాగం, ధైర్యం, స్వాభిమానం నేటి తరానికి స్ఫూర్తి అని, పాపన్న ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ ,మండల అధ్యక్షులు పూదరిరవీం దర్ గౌడ్,రాష్ట్ర నాయకులు బూర వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థ గౌరవాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడటమే ధ్యేయం

- తెలంగాణ హైకోర్టులో ఘనంగా జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ జన్మదిన వేడుకలు
- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్
- మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ పి.వి. నరసింహారావు వారసత్వం, ఆశయాలే నాకు మార్గదర్శకం



**హైదరాబాద్ (పీపుల్స్ డైరీ - ఆగస్టు 18) :** తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) గౌరవ న్యాయమూర్తి జస్టిస్ శ్రీ ఎన్. వి. శ్రవణ్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం హైకోర్టు ప్రాంగణంలో అత్యంత వైభవంగా,కోలాహలంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. భారతదేశ దిగ్గజ నాయకుడు, మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ శ్రీ పి.వి. నరసింహారావు మనవడైన జస్టిస్ శ్రవణ్ కుమార్.. తన తాత స్ఫూర్తితో న్యాయరంగానికి విశిష్ట సేవలందిస్తూ, సమర్థవంతమైన, నిష్పాక్షికమైన తీర్పులతో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ శుభసందర్భంగా హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) ఈ. రవీందర్ రెడ్డి నేతృత్వంలో ప్రముఖ న్యాయవాదులు శ్రీ బోయిని ఆనంద్, శ్రీ గుడి మధుసూదన్ రెడ్డి, శ్రీ చట్ల మణికుమార్ తదితర న్యాయకోవిదులు జస్టిస్ శ్రవణ్ కుమార్ ని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించి నప్పటి నుండి రాజ్యాం గబద్ధమైన విలువలను కాపాడుతూ, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడంలో ఆయన చూపుతున్న శ్రద్ధ, నిరంతర కృషి వర్ధమాన న్యాయవాదులకు ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా పలువురు సీనియర్ న్యాయవాదులు కొనియాడారు. ఆయనకు భగవంతుడు పరిపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. తనకు శుభాకాంక్షలు తెలియజేసిన న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియు అభిమానులను ఉద్దేశించి గౌరవ న్యాయమూర్తి మాట్లాడుతూ "నన్ను ఆశీర్వదించి, ఇంతటి ప్రేమాభిమానాలను అందించిన తోటి న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. న్యాయవ్యవస్థ అనేది ప్రజాస్వామ్యానికి, సమాజానికి బలమైన పునాది. మా తాత, మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ పి.వి. నరసింహారావు నాకు నేర్పిన విలువలు, క్రమశిక్షణ, దేశభక్తే నన్ను ఈ రోజు ఈ స్థాయిలో నిలబెట్టాయి. ప్రజాసేవ, రాజ్యాంగ పరిరక్షణనే ఆయన తన శ్వాసగా భావించేవారు.అదే మార్గంలో నడుస్తూ, రాజ్యాంగం పట్ల పూర్తి నిష్ఠతో పనిచేయడమే నేను ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి.సామాన్య మానవుడికి న్యాయం త్వరితగతిన, పారదర్శకంగా అందడమే మన న్యాయవ్యవస్థ ప్రధాన లక్ష్యం.బాధితులకు కాలయాపన లేకుండా న్యాయఫలాలు అందించడంలో న్యాయవాదుల పాత్ర అత్యంత కీలకమైనది. సీనియర్ న్యాయవాదులతో పాటు యువ న్యాయవాదులు చట్టాలపై అవగాహన పెంచుకుని, నిరంతరం అధ్యయనం చేస్తూ బాధితులకు అండగా నిలవాలి.నా ఈ న్యాయసేవా ప్రయాణంలో మీరందరూ చూపిస్తున్న ఈ గౌరవం, ఆప్యాయత నాపై బాధ్యతను మరింత పెంచాయి. సమాజానికి, ప్రజా సంక్షేమానికి నా శక్తివంచన లేకుండా సేవ చేయడానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు.ఈ వేడుకల్లో పలువురు హైకోర్టు సీనియర్,జూనియర్ న్యాయవాదులు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లు, కోర్టు అధికారులు, సిబ్బంది అభిమానులు పాల్గొని జస్టిస్ శ్రవణ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గణపురంలో విచ్చలవిడిగా మైనర్ల డ్రైవింగ్.. పాఠశాలకు బైక్‌లపై వస్తున్న విద్యార్థులు

- రోడ్లపై వేగం.. విన్యాసాలతో ప్రమాదకర ప్రయాణం
- వాహనం నడిపే అర్హత లేకున్నా బైక్‌లపై దూకుడు
- ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఏదీ...?
- తల్లిదండ్రుల నిర్లక్ష్యంతోనే బైక్ పై మైనర్లు...!
- హెల్మెట్ లేకుండానే రోడ్లపై పరుగులు
- వేగమే ముద్దు.. భద్రత గాలికి...?
- ఇద్దరు, ముగ్గురు కలిసి బైక్‌లపై ప్రయాణం
- పాఠశాలల వద్ద తనిఖీలు కరువు
- పోలీసుల నిఘా ఎక్కడ...?
- ప్రమాదం జరిగితేనే మేల్కొంటారా?
- ఇప్పటికైనా అడ్డుకట్ట వేయాలని ప్రజల విజ్ఞప్తి

**గణపురం, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలో మైనర్ల డ్రైవింగ్ రోజురోజుకూ మితిమీరుతోంది. వాహనం నడిపే వయసు లేకపోయినా కొందరు మైనర్లు ద్విచక్ర వాహనాలతో రహదారులపైకి వస్తున్నారు. పాఠశాలలకు సైతం బైక్‌లపై రాకపోకలు సాగిస్తూ నిబంధనలను బేఖాతరు చేస్తున్నారు. మరోవైపు కొందరు రోడ్లపై వేగంగా దూసుకెళ్లడం, స్టంట్లు చేయడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడుతున్నా సంబంధిత అధికారులు, పాఠశాలల యాజమాన్యాలు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిన్న వయసులోనే వాహనాలు నడుపుతూ మైనర్లు ప్రమాదకర విన్యాసాలకు పాల్పడుతున్న దృశ్యాలు తరచూ కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు పాఠశాలల వద్ద ఉదయం, మధ్యాహ్నం వేళల్లో మైనర్లు ద్విచక్ర వాహనాలతో కనిపిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. కొందరు విద్యార్థులు ఇంటి నుంచి బైక్‌లపై నేరుగా పాఠశాలలకు వస్తుండగా, మరికొందరు స్నేహితులతో కలిసి బైక్‌లపై తిరుగుతున్నారని అంటున్నారు. వాహనాలు నడిపే అర్హత లేని విద్యార్థులకు తల్లిదండ్రులు బైక్‌లు ఇవ్వడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడుతోందనే విమర్శలు ఉన్నాయి. పిల్లలపై తల్లిదండ్రులు పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఉన్నప్పటికీ, కొందరు మాత్రం చిన్న వయసులోనే వాహనాలు నడుపుతున్నా పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. పాఠశాలలకు విద్యార్థులు సురక్షితంగా చేరుకునేలా చూడాల్సిన బాధ్యత యాజమాన్యాలపైనా ఉందని స్థానికులు అంటున్నారు. అయితే పాఠశాల గేట్ల వద్దే మైనర్లు బైక్‌లతో కనిపిస్తున్నా వారిని ప్రశ్నించే వారు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థులు వాహనాలతో వస్తున్నారా? ఎవరు నడుపుతున్నారు? అనే విషయాలపై పాఠశాలల యాజమాన్యాలు దృష్టి సారించాల్సి ఉన్నా తగిన పర్యవేక్షణ కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. కనీసం తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి మైనర్లను బైక్‌లపై పాఠశాలలకు పంపించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరోవైపు కొందరు మైనర్లు రోడ్లపై బైక్‌లతో స్టంట్లు చేస్తూ హల్‌చల్ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వేగంగా బైక్‌లు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ఒకే బైక్‌పై ఇద్దరు, ముగ్గురు వెళ్లడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని చెబుతున్నారు. కొందరు యువకులు ఇతరులను ఆకట్టుకునేందుకు రహదారులపైనే ప్రమాదకర విన్యాసాలు చేస్తుండటంతో అటుగా వెళ్లే వాహనదారులు, పాదచారులు భయాందోళనకు గురవుతున్నారని అంటున్నారు. మండలంలో మైనర్ల డ్రైవింగ్ పెరుగుతున్నా పోలీసులు, రవాణాశాఖ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించకపోవడం వల్లే సమస్య తీవ్రతరమవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పాఠశాలలు ప్రారంభమయ్యే, ముగిసే సమయాల్లో ప్రధాన రహదారులు, పాఠశాలల పరిసరాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తిస్తే వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతోపాటు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మైనర్ల డ్రైవింగ్‌పై ఇప్పటికైనా కఠిన నిఘా పెట్టకపోతే ఏదైనా పెద్ద ప్రమాదం చోటుచేసుకునే అవకాశం ఉందని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, పోలీసులు, రవాణాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మైనర్ల డ్రైవింగ్‌కు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు అంటున్నారు.

# బహుజన వీరుడి చరిత్రను స్మరించుకున్న నాయకులు

- ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి




**హుజూరాబాద్, ఆగస్టు 18 ( పీపుల్స్ డైరీ) :** బహుజన వీరుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వేడుకలను బహుజన పూలే--అంబేద్కర్ వాద మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సిటిజన్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందేల వెంకన్న, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదుగుల ఓదెలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతంలో ఆధిపత్య పాలకులను ఎదిరించి సాధారణ ప్రజల కోసం పోరాడిన వీరుడిగా సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ప్రస్తుత జనగామ జిల్లా రఘునాథ్‌పల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించిన పాపన్న గౌడ్ చిన్ననాటి నుంచే ధైర్యసాహసాలతో ముందుకు సాగారని తెలిపారు. సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్‌ను బహుజన వీరుడిగా, ప్రజా నాయకుడిగా స్మరించుకోవాలని వారు అన్నారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బహుజన పూలే--అంబేద్కర్ వాదులు మాతంగి రమేష్, బత్తుల అజయ్, ఈరెల్లి భాస్కర్, రాహుల్, బోరగల కొమరయ్య తదితరులు పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

# అనాథ వృద్ధుడిని ఆప్యాయతతో వీడ్కోలు

## కుటుంబ సభ్యుల్ల కలిసి దహన సంస్కరాలు నిర్వహించిన పెర్కపల్లి గ్రామస్థులు



**సైదాపూర్ ఆగస్టు 18 ( పీపుల్స్ డైరీ) :** రక్తసంబంధం లేకున్నా నాలుగు దశాబ్దాల ఆత్మీయ బంధాన్ని గుర్తుచేసుకుంటూ ఓ అనాథ వృద్ధుడికి గ్రామమంతా ఏకమై కన్నీటి వీడ్కోలు పలికింది. దాతల సహకారంతో దహన సంస్కారాలు పూర్తి చేసి తోటివారికి ఆదర్శంగా నిలిచింది. స్థానికుల కథనం ప్రకారం.. ఆంధ్ర ప్రాంతానికి చెందిన లక్కర్సు పుల్లయ్య (76) సుమారు 40 ఏళ్ల క్రితం సైదాపూర్ మండలం పెర్కపల్లి గ్రామానికి కూలి పని నిమిత్తం వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. స్థానికంగానే రేషన్, ఆధార్ కార్డులు పొంది పింఛనుతో జీవనం సాగిస్తున్నారు. అందరితో మర్యాదగా ఉంటూ గ్రామంలో ఒకరిగా కలిసిపోయారు. వయోభారంతో ఇబ్బంది పడుతున్న పుల్లయ్యను బెజ్జంకి మండలం గాగిల్లాపూర్‌లోని అనాథాశ్రమానికి తరలించాలని గ్రామస్థులు భావించారు. అయితే, దశాబ్దాలుగా ఉన్న ఊరిని విడిచి వెళ్లడం ఇష్టం లేక మనోవేదనకు గురైన ఆయన.. మంగళవారం ఉదయం స్థానిక గ్రంథాలయం ఆవరణలో అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బబితా-శ్రీనివాస్, ఉపసర్పంచ్ బోళ్ల పరమేశ్వర్, పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు భిక్షపతి, వార్డు సభ్యుడు జక్కోజు సుదర్శన్, కుమార్, పి.రమేశ్, సిహెచ్.సాయి, సిరంశెట్టి ప్రభాకర్, పి.అంజయ్య తదితరులు స్పందించారు. దాతల సహకారంతో విరాళాలు సేకరించి, మృతదేహాన్ని ట్రాక్టర్‌లో స్మశానవాటికకు తరలించి శాస్త్రోక్తంగా దహన సంస్కారాలు పూర్తి చేశారు. తమ గ్రామంలో ఆశ్రయం పొందిన వృద్ధుడికి గౌరవప్రదంగా వీడ్కోలు పలికి గ్రామస్థులు మానవత్వాన్ని చాటారు.

# పూడూర్-కిష్టాపూర్ వార్డులో డిప్యూటీ కమిషనర్ క్షేత్రస్థాయి పర్యటన

## రోడ్లు, వీధి దీపాలు, పార్కులు, శ్మశానవాటిక తదితర ప్రాంతాల పరిశీలన



**మేడ్చల్ ఆగస్టు 18:-(పీపుల్స్ డైరీ):-** పూడూర్--కిష్టాపూర్ వార్డు పరిధిలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సుధాంష్ మంగళవారం ఉదయం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. టీచర్స్ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, బ్రాడ్‌వే కాలనీ, హైటెక్ స్కూల్ రోడ్, అథ్వెల్లి గ్రామం, శాంతా బయోటెక్ రోడ్ ప్రాంతాల్లో పర్యటించి స్థానిక పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని రోడ్లు, వీధి దీపాలు, పార్కులు, శ్మశానవాటిక, కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్ తదితర మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించారు. అభివృద్ధి అవసరాలు, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించారు.స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడిన డిప్యూటీ కమిషనర్ వారి సమస్యలు, అవసరాలు, సూచనలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను నమోదు చేసి, తక్షణ శ్రద్ధ అవసరమైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యలను చేపట్టేందుకు క్షేత్రస్థాయి పరిస్థితుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

# పూడూరులో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం



**మేడ్చల్, ఆగస్టు 18:** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూరు--కిష్టాపూర్ డివిజన్‌లో పూడూరు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. నాయకులు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన, డిప్యూటీ కమిషనర్ సుధాంశుకు నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పూడూరు గ్రామంలోని అన్ని రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు వారు పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని నాయకులు తెలిపారు. సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీలు, వీధి దీపాలు తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సింగరేణి పోచయ్య, మాజీ సర్పంచ్ బాబు యాదవ్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నీరుడి రఘు, మాజీ ఉప సర్పంచ్ మానేపల్లి వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు హన్మంత్ రెడ్డి, శేషికుమార్, పుట్నాల శ్రీకాంత్‌తో పాటు గ్రామస్తులు తుపాకుల తిరుపతి, బక్క నాగరాజు, బక్క శేఖర్, గడ్డం బాబు, శ్రీశైలం యాదవ్, తుపాకుల ప్రభాకర్, డప్పు బిక్షపతి, మజ్జిగ శంకర్ రెడ్డి, కుంట రంగారెడ్డి, నీరుడి సుధాకర్, ఏర్పుల మహేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి: ఎంపీ ఈటల రాజేందర్

**మేడ్చల్, గౌడవెల్లి, గుండ్లపోచంపల్లి స్టేషన్లు, పనులను నాయకులతో కలిసి పరిశీలించిన ఎంపీ ఈటల రాజేందర్**



**మేడ్చల్ ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న రైల్వే స్టేషన్ల అభివృద్ధి, రైల్వే అండర్ బ్రిడ్జిలు పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం మేడ్చల్, గౌడవెల్లి, గుండ్లపోచంపల్లి రైల్వే స్టేషన్లతో పాటు ఆయా ప్రాంతాల్లోని =ఖదీలను ఈటల రాజేందర్ పరిశీలించారు. రైల్వే అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించి, నిర్మాణ పనుల్లో జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను సమన్వయంతో త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తూ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఈటల తెలిపారు. మేడ్చల్ ప్రాంతంలోనూ రైల్వే మౌలిక వసతులను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రహదారి అనుసంధానం, పార్కింగ్, ప్లాట్‌ఫారాలు, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. =ఖదీల వద్ద రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచాలని ఆదేశించారు. మేడ్చల్, గౌడవెల్లి, గుండ్లపోచంపల్లి ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నందున అందుకు అనుగుణంగా రైల్వే రవాణా వ్యవస్థను కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యలను తగ్గిస్తూ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా రైల్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. స్థానిక నాయకులు, ప్రజలు ఎంపీ దృష్టికి తీసుకువచ్చిన రైల్వే సమస్యలను కూడా ఈటల రాజేందర్ పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డివిజన్ ఇన్‌చార్జి పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, మేడ్చల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, కోశాధికారి లవంగ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి మురళీ గుప్త, బీజేవైఎం అధ్యక్షులు రాగం అర్జున్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# నాకు భూమి ఇప్పించి న్యాయం చేయండి

**హుస్నాబాద్ ఆర్డీవోకు వృద్ధురాలి వేడుకోలు**



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ)** :మేజర్ న్యూస్ నా భూమి నాకు ఇప్పించి న్యాయం చేయాలని, నా భర్త పేరు మీద ఉన్న భూమిని అక్రమంగా మా పెద్ద కుమారుడు జూపల్లి రాజేశ్వరరావు అక్రమంగా పట్టా చేయించుకున్నాడని అతను తర్వాత తన భార్య జూపల్లి అంజలీదేవి పేరు మీద విరాత్ చేయించాడని నాకు ఇద్దరు కుమారులని అందులో చిన్న కుమారుడు జూపల్లి చంద్రశేఖర రావు ఉన్నారని అయి-ంతే మొత్తం భూమిని పెద్ద కుమారుడే అనుభవిస్తున్నాడని చిన్న కుమారుడు పేరు మీద కూడా వాటా రాలేదని అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు జూపల్లి భారతమ్మ ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. రెండు ఎకరాల 10 గుంటల భూమి మొత్తం ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్కు లో పోయిందని దాంట్లో భాగంగా నాకు రావాల్సిన భూమి నాకు ఇప్పించగలరని, ఆమె విలేకరుల ముందు బోరున విలపించారు. వృద్ధాప్యంలో నా బాగోగులు ఎవరు చూడడం లేదని కాస్త చిన్న కుమారుడు చంద్రశేఖర రావు మాత్రమే మానవతా దృక్పథంతో చూస్తున్నాడని ఆ వాటా పూర్తిగా నాకు గాని నా చిన్న కుమారుడు గాని బదిలాయించాలని ఆమె అన్నారు. ఇండస్ట్రియల్ పార్కులో భాగంగా నష్టపరిహారం కింద 18 లక్షల రూపాయలు ఎకరం చొప్పున వచ్చాయని ఇట్టి డబ్బులు పెద్ద కుమారుడి భార్య మాత్రమే అనుభవిస్తుందని ఇందులో మాకు కూడా వాట ఉందని ఆమె ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. అన్యాయంగా నా భూమి నాకు తెలవకుండా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అట్టి భూమిని మళ్లీ నాకు చెందే విధంగా పూర్తి విచారణ జరిపి నాకు న్యాయం చేయాలని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ప్రభుత్వ కాలేజీల్లో విద్యతో పాటు టెక్నాలజీపై దృష్టి పెట్టాలి

**జూనియర్ లెక్చరర్లకు జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచన**



**మేడ్చల్, ఆగస్టు 18:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు అధిక సంఖ్యలో వస్తున్నందున వారికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా బోధనలో భాగం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జూనియర్ లెక్చరర్లకు సూచించారు. మంగళవారం పూర్వపు రంగారెడ్డి జిల్లా పరిధిలోని సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా విద్యతో పాటు నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు అందిస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో లెక్చరర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా లెక్చరర్లు ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని సూచించారు. అందుకు శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కళాశాల దశలోనే విద్యార్థులకు జీవితంపై, భవిష్యత్తుపై సరైన మార్గనిర్దేశం చేయాల్సిన బాధ్యత లెక్చరర్లపై ఉందన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయని ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు.

# భగవద్గీత జ్ఞాన మందిరంలో వైభవంగా సామూహిక కుంకుమ పూజలు

- లలితా పారాయణం, లక్ష్మీ అష్టోత్తర పారాయణంతో భక్తిమయంగా మారిన ఆలయ ప్రాంగణం
- విశేష అలంకరణలో అమ్మవారి దివ్య దర్శనం.. భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ



**జమ్మికుంట, ఆగస్టు 18, పీపుల్స్ డైరీ :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ని భగవద్గీత జ్ఞాన మందిరంలో అమ్మవారి సామూహిక కుంకుమ పూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో లలితా పారాయణం, లక్ష్మీ అష్టోత్తర పారాయణం భక్తిపూర్వకంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణలు, భక్తుల ఆధ్యాత్మిక ప్రార్థనలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. అనంతరం అమ్మవారిని వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించి భక్తులకు దివ్య దర్శనం కల్పించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు. అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేకంగా ప్రార్థించారు.

**మహిళా భక్తులకు కృతజ్ఞతలు**

సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళా మాతలందరికీ ఆలయ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి సేవలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అమ్మవారి అనుగ్రహం ప్రతి కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని, కుటుంబ సభ్యులందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం సమాజానికి ఆదర్శం

**బీసీ జేఏసీ నాయకుల ఉద్బోధ**

**హుజురాబాద్, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ):** బహుజన వీరుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి సమాజానికి ఆదర్శమని హుజురాబాద్ బీసీ జేఏసీ నాయకులు పేర్కొన్నారు. హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఉత్సవ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రెంటాల సుహాసిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవాధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ.. గౌడ సామాజిక వర్గ ముద్దుబిడ్డగా సర్వాయి పాపన్న గౌడ్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. కిలాషాపూర్‌లో జన్మించిన పాపన్న గౌడ్ గోల్కొండ కోటపై జెండా ఎగురవేసి మొగల్ పాలకులను ఎదిరించిన వీరుడని కొనియాడారు. ఆనాటి భూస్వామ్య, జమీందారీ, జాగీర్దారీ, పెత్తందారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న గౌడ్ గెరిల్లా సైనిక దళాన్ని ఏర్పాటు చేసి ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని తెలిపారు. మొగల్ పాలకుల కుట్రలో వీరమరణం పొందినప్పటికీ ఆయన పోరాట స్ఫూర్తి నేటికీ బీసీ, బహుజన వర్గాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని బలహీన వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని, సామాజిక న్యాయం సాధించడంతో పాటు రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమించాలని జనార్ధన్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షుడు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, బీసీ జాతీయ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజ కవర్గ మహిళా జనరల్ సెక్రటరీ దేవసాని ప్రియదర్శిని, బీసీ జేఏసీ నాయకులు విలాసాగరపు వీరస్వామి, చీకట్ల సమ్మయ్య, మామునూరు ప్రవీణ్‌కుమార్, కొలిపాక క్రాంతికుమార్, చల్లూరి రఘుచారి, పంజాల



శ్రీధర్, దాసరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల స్థలాలపై కేసులు.. కాంగ్రెస్‌పై సీపీఐ నేత ఫైర్



**హుజురాబాద్, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వమే పట్టాలు ఇచ్చి, సర్వే నంబర్లు కేటాయించి, ఇంటి నంబర్లు సైతం మంజూరు చేసిన జర్నలిస్టుల నివేశన స్థలాలపై కేసులు నమోదు చేయడం కాంగ్రెస్ నాయకులు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని సీపీఐ సీనియర్ నాయకుడు మర్రి వెంకటస్వామి తీవ్రంగా విమర్శించారు. జర్నలిస్టుల నివేశన స్థలాలపై కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో పాత్రికేయులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం మూడో రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరాన్ని సందర్శించిన వెంకటస్వామి జర్నలిస్టులకు సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ తదితర అధికారుల సమక్షంలో చట్టపద్ధతిగా 120 గజాల చొప్పున స్థలాలకు పట్టాలు అందజేసి, ఇంటి నంబర్లు సైతం కేటాయించారని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాల ఆధారంగా పలువురు జర్నలిస్టులు అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్నారని, వారికి ఇంటి నంబర్లు కూడా మంజూరయ్యాయని తెలిపారు. ప్రభుత్వ రికార్డుల్లో స్పష్టంగా ఉన్న భూమి విషయంలో వాస్తవాలను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు, కోర్టు పేరుతో కాలయాపన చేయడం సరికాదన్నారు. కోర్టు నుంచి ఎలాంటి స్టే ఉత్తర్వులు లేనప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు తాత్సారం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించడంతో పాటు, అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్న బాధిత జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెంటనే స్పందించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, తహసీల్దార్, ఆర్డీవోలు దీక్షా శిబిరాన్ని సందర్శించి సమస్య పరిష్కారంపై లిఖితపూర్వక హామీ ఇవ్వాలని, లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తామని వెంకటస్వామి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత జర్నలిస్టులు, జేఏసీ నాయకులు వంగల హనుమంత్ గౌడ్, వేల్పుల రత్నం, ఓసీ జేఏసీ నాయకురాలు ప్రభావతి రెడ్డి, బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్, ముదిరాజ్ సంఘం నాయకులు కొలిపాక సమ్మన్నతో పాటు ప్రజాసంఘాల నాయకులు, వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో మరిన్ని రైళ్లకు హాల్ట్ కల్పించాలి

- ఎంపీ ఈటల రాజేందర్‌కు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో వినతిపత్రం

**మేడ్చల్ ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ కల్పించాలని కోరుతూ మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు, రైల్వే అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ మేడ్చల్ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రైల్వే ప్రయాణికుల సంఖ్య కూడా పెరుగుతోందన్నారు. మేడ్చల్ మీదుగా అనేక రైళ్లు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో మరిన్ని రైళ్లకు హాల్ట్‌లు కల్పించే అంశాన్ని రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.

**వేలాది మంది ప్రయాణికులకు ప్రయోజనం**



జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ మేడ్చల్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు రైళ్లలో ప్రయాణిస్తున్నారని తెలిపారు. ముఖ్యమైన రైళ్లకు మేడ్చల్‌లో హాల్ట్ లేకపోవడంతో ప్రయాణికులు సికింద్రాబాద్, కాచిగూడ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. మేడ్చల్ స్టేషన్‌లో మరిన్ని రైళ్లను నిలిపితే వేలాది మంది ప్రయాణికులకు సమయం, రవాణా ఖర్చు ఆదా అవుతుందని పేర్కొన్నారు. పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మేడ్చల్ రైల్వే స్టేషన్‌కు మరింత ప్రాధాన్యత కల్పించాలని రైల్వే శాఖను కోరారు. ప్రజల దీర్ఘకాలిక రవాణా అవసరాలను పరిష్కరించేందుకు ఎంపీ ఈటల రాజేందర్ చొరవ తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డివిజన్ ఇన్‌చార్జి పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, కోశాధికారి లవంగ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి మురళీ గుప్త, బీజేవైఎం అధ్యక్షులు రాగం అర్జున్, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శులు కానుకంటి వంశీ విజయ్ వంజరి, జకట ప్రేమదాసు, ఉపాధ్యక్షులు మైసరి రాజు వంజరి, సర్వేశ్వర రెడ్డి, కార్యదర్శి విష్ణు గౌడ్, సీనియర్ నాయకులు ధాత్రిక లక్ష్మణ్ వంజరి, చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, రాఘవ రెడ్డి, గోపు నాగరాజు, వంశీ రెడ్డి, పోతుల హరిబాబు రెడ్డి, మామిళ్ల నర్సింగ్, మహేష్ గౌలికర్, పురుషోత్తం, మహీందర్, మహిళా నాయకురాలు అనిత తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన మయూర ఇండియా కంపెనీ సమ్మె

**మేడ్చల్ ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ పరిధిలోని మయూర ఇండియా కంపెనీ ఎదుట ఉద్యోగులు చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఉద్యోగులకు మద్దతుగా మేడ్చల్ జిల్లా బీఆర్‌టీయూ అధ్యక్షుడు శంభు ప్రభాకర్ సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల చార్టర్ ఆఫ్ డిమాండ్స్‌పై యాజమాన్యం తక్షణమే చర్చలు జరిపి న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కక్షసాధింపు చర్యలు, వేధింపులు నిలిపివేయాలని కోరారు. 2022లో కోత విధించిన టిడిపి ఇన్సెంటివ్‌లను వెంటనే చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ సంతోష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజయ్యతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు



# స్వతంత్ర విచారణ జరిపించండి

(2వ పేజీ తరువాయి)

చేయనున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కమిటీలో ఎవరెవరు ఉండాలనే దానిపై సంబంధిత వర్గాలు, పిటిషనర్ల సూచనలను చేర్చిన తర్వాత రేపు తుది ఉత్తర్వులను విడుదల చేస్తామని పేర్కొంది. తమవైపు నుంచి సీబీఐ మాజీ డైరెక్టర్ ఒకరిని, అలాగే మాజీ న్యాయమూర్తి ఒకరిని ఈ కమిటీలో చేర్చింది. విద్యార్థుల నిరసన ప్రదర్శన, పోలీసుల చర్యలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని ఈ కమిటీకి సమర్పిస్తామని, అలాగే ఢిల్లీ, ఇతర ప్రాంతాల్లో జరిగిన నిరసన ప్రదర్శన సందర్భంగా మహిళా నిరసనకారులు లక్ష్యంగా చేసుకున్నారని వచ్చిన ఫిర్యాదులు, ఆరోపణలను కూడా ఈ కమిటీ పరిశీలిస్తుందని సుప్రీంకోర్టు తెలిపింది. అలాగే విద్యార్థులపై మూసేయాల్సిన కేసుల వివరాలను కూడా ఇవ్వాలని కేంద్రానికి సూచించింది.

నీట్ పరీక్షలో చోటు చేసుకున్న అక్రమాల నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ.. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ గత నెలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దాదాపు నెలరోజుల పాటు నిరసనలు చేపట్టింది. ఆ తర్వాత గత నెల 20న పార్లమెంట్ మార్చ్ కు కూడా పిలుపునిచ్చింది. దీంతో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు వచ్చి ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు వీరిని అడ్డుకునేందుకు బలప్రయోగం కూడా చేశారు. ఆ తర్వాత కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. దీంతో వివాదం సద్దుమణిగిందని అంతా అనుకున్నారు. కానీ ఇవాళ బిగ్ ట్విస్ట్ ఎదురైంది.

# ఉరి విధానమే ప్రామాణికం

(2వ పేజీ తరువాయి)

ఇతర మార్గాలను అవలంబించాలని కోరుతూ న్యాయవాది రిషి మల్హోత్రా ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు.



అయితే ఈ అంశంపై గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన మూడు వేర్వేరు తీర్పులను లార్జర్ బెంచ్‌కు నివేదించాలని పిటిషనర్ కోరినప్పటికీ.. అలా చేయడానికి తగిన ప్రాతిపదికలు లేవని బెంచ్ స్పష్టం చేసింది. సీఆర్‌పీసీ సెక్షన్ 354(5) కింద ఉరి తీయడం అత్యంత బాధాకరమైనది, అమానుషమైనదని పిటిషనర్ పేర్కొన్నారు.

**ప్రత్యామ్నాయ పద్ధతుల్లో అయితే 5 నిమిషాల్లోనే ప్రాణం పోతుంది..**

ఉరి తీసిన తర్వాత మరణాన్ని ధృవీకరించడానికి దాదాపు 40 నిమిషాలు పడుతుందని, అదే లైథల్ ఇంజెక్షన్, గ్యాస్ ఛాంబర్ లేదా కాల్చి చంపడం వంటి మార్గాల్లో అయితే కేవలం 5 నిమిషాల్లో ప్రాణం పోతుందని విన్నవించారు. ఆర్టికల్ 21 ప్రకారం గౌరవప్రదమైన మరణం పొందే హక్కు ప్రాథమిక హక్కు అని వాదించారు. అందుకే ఉరిశిక్షకు బదులుగా వీటిలో ఏదో ఒక దాన్ని అమలు చేయాలని స్పష్టం చేశారు. అయితే విచారణ జరిపిన న్యాయస్థానం.. ఈ పిటిషన్‌ను తిరస్కరించింది. ఉరిశిక్షే అమలు చేస్తామని తేల్చి చెప్పింది. అయితే ఈ పిటిషన్‌ను తిరస్కరించినంత మాత్రాన భవిష్యత్తు పరిశోధనలకు తలుపులు మూసుకుపోయినట్లు కాదని కూడా ధర్మాసనం వ్యాఖ్యానించింది.

భవిష్యత్తులో ఉరిశిక్షకంటే మెరుగైన, శాస్త్రీయమైన, వైద్యపరమైన ఆధారాలు లభిస్తే.. రాజ్యాంగపరంగా ఈ అంశాన్ని మళ్లీ పరిశీలించవచ్చని కోర్టు స్పష్టం చేసింది. మరణశిక్ష అమలుకు సంబంధించి ప్రత్యామ్నాయ పద్ధతులపై నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర సమీక్ష జరిపే స్వేచ్ఛ కేంద్ర ప్రభుత్వానికి ఉందని పేర్కొంది.

# వృద్ధులపై గ్లోబల్ వార్మింగ్ ఎఫెక్ట్...

(2వ పేజీ తరువాయి)

పైగా జనాభా, 80 శాతానికి పైగా వృద్ధులు ఏడాదిలో కనీసం 180 గంటల పాటు శరీరానికి భరించలేని వేడిని ఎదుర్కొనే అవకాశం ఉందని అధ్యయనం అంచనా వేసింది. ప్రస్తుతం 1.5 డిగ్రీ సెల్సియస్ గ్లోబల్ వార్మింగ్ దిశగా ప్రపంచం సాగుతున్న నేపథ్యంలో ఢిల్లీ, విస్తృత ఇండో-గంగెటిక్ మైదాన ప్రాంతాల్లోని వృద్ధులు ఏడాదికి దాదాపు 1,000 గంటలు లేదా అంతకంటే ఎక్కువ కాలం ప్రమాదకరమైన వేడిని ఎదుర్కొనే అవకాశం ఉందని పరిశోధకులు తెలిపారు. 3 డిగ్రీల ఉష్ణోగ్రత పెరుగుదల చోటుచేసుకుంటే ఈ సమయం 2,000 గంటలకు పైగా పెరగవచ్చని అంచనా. ఈ తీవ్రమైన వేడి ఏడాది మొత్తం సమానంగా ఉండదని, ప్రధానంగా మే నుంచి సెప్టెంబర్ మధ్య కేంద్రీకృతమవుతుందని అధ్యయన ప్రధాన రచయిత ప్రొఫెసర్ క్విన్‌కిన్ కాంగ్ తెలిపారు.

**పగలు, రాత్రి వేడి.. వృద్ధులకు కోలుకునే అవకాశం కూడా కష్టం**

3 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రత పెరుగుదల సంభవిస్తే వృద్ధులు వరుసగా అనేక నెలల పాటు పగలు, రాత్రి రెండింటిలోనూ భరించలేని వేడిని ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడవచ్చని పరిశోధకులు హెచ్చరించారు. రాత్రిపూట కూడా ఉష్ణోగ్రతలు తగ్గకపోతే శరీరానికి వేడి నుంచి కోలుకునే అవకాశం తగ్గిపోతుంది. దీంతో శీతలీకరణ సదుపాయాలు, విద్యుత్, వైద్య సేవలు, హీట్-రెస్పాన్స్ కార్యక్రమాలపై భారీ ఒత్తిడి పడే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.

**వృద్ధులకే ఎందుకు ఎక్కువ ముప్పు?**

వయసు పెరిగే కొద్దీ శరీరం వేడిని నియంత్రించే సామర్థ్యం తగ్గుతుంది. వృద్ధులు తక్కువగా చెమట పడతారు. రక్తనాళాల స్పందన మందగిస్తుంది. వేడి పరిస్థితుల్లో గుండెపై కూడా ఎక్కువ భారం పడుతుంది. ఇప్పటివరకు వేడి తట్టుకునే శరీర సామర్థ్యంపై నిర్వహించిన అనేక అధ్యయనాలు ఆరోగ్యవంతులైన యువకుల డేటాపైనే ఎక్కువగా ఆధారపడ్డాయని పరిశోధకులు తెలిపారు. దీంతో వృద్ధులకు ఉన్న ప్రమాదాన్ని గతంలో కనీసం రెండు రెట్లు తక్కువగా అంచనా వేసి ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# హుస్సేన్ సాగర్ పునరుజ్జీవనం?

## మారనున్న లేక్ ఫ్రంట్ రూపురేఖలు

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరానికి ప్రతీకగా, చారిత్రక సాక్ష్యంగా నిలిచే హుస్సేన్‌సాగర్‌కు మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు హెచ్ఎండీఏ సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఒకప్పుడు నగరవాసులకు తాగునీటిని అందించిన ఈ జలాశయం, కాలక్రమేణా పారిశ్రామిక వ్యర్థాలు, మురుగునీటి ప్రవాహం, నిర్వహణ లోపాలతో తన సహజ సౌందర్యాన్ని కోల్పోయింది. ఈ పరిస్థితికి శాశ్వత పరిష్కారం చూపుతూ, పర్యావరణాన్ని కాపాడటంతో పాటు పర్యాటకులకు అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పించేందుకు హెచ్ఎండీఏ ప్రత్యేక మాస్టర్ ప్లాన్‌కు రూపకల్పన చేస్తోంది. ఈ మాస్టర్ ప్లాన్ తయారీ కోసం అర్హత కలిగిన కన్సల్టెన్సీ సంస్థను ఎంపిక చేసేందుకు మరో వారం పది రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో టెండర్లు పిలిచేందుకు అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

హుస్సేన్ సాగర్ పునరుజ్జీవనంలో అత్యంత కీలమైన అంశం కాలుష్య నియంత్రణ. వివిధ నాలాల ద్వారా సాగర్‌లోకి మురుగు చేరకుండా నిరోధించేందుకు ప్రస్తుతం ఉన్న సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల సామర్థ్యాన్ని, నిర్వహణను మరింత బలోపేతం చేయనున్నారు. కొత్త మురుగు మళ్లింపు పైపులైన్లతో పాటు గ్రీన్ స్కేపింగ్, పర్యావరణహిత అర్బన్ డిజైన్లను అమలు చేసి సాగర్ నీటిని స్వచ్ఛందంగా మార్చటమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సుందరీకరణలో భాగంగా సంజీవయ్య పార్కును ప్రత్యేకంగా తీర్చిదిద్దనున్నారు. గతంలో నగరవాసులను ఆకట్టుకొని ప్రస్తుతం కనుమరుగైన రోజ్ గార్డెన్ స్థానంలో కొత్త థీమ్ గార్డెన్లు, వనాలను అభివృద్ధి చేస్తారు. ముఖ్యంగా పిల్లలు, విద్యార్థులలో పర్యావరణం, ప్రకృతి, హైదరాబాద్ నగర చరిత్రపై అవగాహన పెంచేలా ఒక అధునాతన లెర్నింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు.

లేక్‌ఫ్రంట్ పరిసరాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో సందర్శకులు ఆహ్లాదకరంగా గడిపేలా సైక్లింగ్ ట్రాక్‌లు, వాకింగ్ పాత్‌లు, యోగా సెంటర్లు, డిజైనర్ ఫుడ్ కోర్టులు నిర్మిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక ఓపెన్ ఎయిర్‌ప్లాజాలు రూపుదిద్దుకోనున్నాయి. ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, పీవీ నరసింహారావు మార్గ్, లుంబినీ పార్క్, పీపుల్స్ ప్లాజా, అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్మారక చిహ్నం పరిసరాలను అనుసంధానిస్తూ సుందరీకరణ పనులు చేపడతారు. పర్యాటకుల రద్దీకి తగ్గట్లుగా రోడ్ల వెడల్పు, విశాలమైన పార్కింగ్ సదుపాయాలు కల్పించనున్నారు. కొంతకాలంగా కళతప్పిన ఎన్టీఆర్ గార్డెన్స్, లుంబినీ పార్కులను ఆధునిక సాంకేతికతతో రీడిజైన్ చేయనున్నారు. ముఖ్యంగా లుంబినీ పార్కులోని లేజర్ షోను సరికొత్త థీమ్‌లతో, అత్యంత ఆకర్షణీయంగా పునర్నించనున్నారు. ఈ ప్రణాళికలు పూర్తిగా అమల్లోకి వస్తే హుస్సేన్‌సాగర్ కేవలం పర్యాటక ప్రాంతంగానే కాకుండా పర్యావరణ పరిరక్షణకు, కుటుంబ సమేత వినోదానికి వేదికగా నిలిచి హైదరాబాద్ గ్రేటర్ నగరానికే తమానికంగా మారనుంది.

# అమెరికా నుంచి లీజుకు అత్యాధునిక సముద్ర నిఘా డ్రోన్లు..

## రూ. 1,943 కోట్లతో భారత్ ఒప్పందం!

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** నౌకాదళం కోసం రెండు ఎంక్యూ-9B సీ గార్డియన్ డ్రోన్‌లను రెండున్నరేళ్ల పాటు (30 నెలలు) లీజుకు తీసుకునేందుకు అమెరికాకు చెందిన రక్షణ రంగ సంస్థ జనరల్ అటామిక్స్‌తో భారత్ ఒప్పందం చేసుకుంది. మొత్తం రూ.1943 కోట్ల విలువైన ఈ ఒప్పందంపై రక్షణ శాఖ, జనరల్ అటామిక్స్ సోమవారం సంతకం చేశాయి. ప్రపంచంలోనే అత్యుత్తమ సుదూర నిఘా డ్రోన్‌గా పేరుగాంచిన సీ గార్డియన్.. హిందూ మహాసముద్రంలో నౌకాదళానికి నిరంతర నిఘా, పర్యవేక్షణ, గూఢచార సేవలను అందించనుంది.

మిలటరీ పరికరాల విషయంలో లీజుకు తీసుకోవడం అరుదుగా అనిపించినప్పటికీ భారత్‌కు ఇది కొత్తేమీ కాదు. గాల్వాన్ లోయలో ఘర్షణ తర్వాత చైనాతో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరినప్పుడు నవంబరు 2020లో రెండు జనరల్ అటామిక్స్ సీ గార్డియన్‌లను భారత్ తొలిసారి లీజుకు తీసుకుంది. అమెరికా-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అశ్చితులు కొనసాగుతున్న తరుణంలో, హిందూ మహాసముద్రంపై నిఘాను మరింత తీవ్రతరం చేయడానికి తాజా ఒప్పందం దోహదం చేయనుంది.

భారత్ ఇప్పటికే కొనుగోలు చేయాలని నిర్ణయించుకునే ఆయుధ వ్యవస్థలను వేగంగా పొందడానికి లీజు ఓ మార్గం. అక్టోబరు 2024లో 31 ఎంక్యూ-9బీ డ్రోన్ల కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకుంది. అయితే వీటి మొదటి దశ డెలివరీలు 2029 నుంచి ప్రారంభం కానున్నాయి. భారత్‌లోని సంక్లిష్టమైన, సుదీర్ఘమైన రక్షణ కొనుగోలు వ్యవస్థ ద్వారా శాశ్వతంగా ఒక ఆయుధాన్ని కొనాలంటే అనేక అనుమతులు, పరిశీలనలు, చర్చలు దాటాల్సి ఉంటుంది. కానీ ఇటీవల అమల్లోకి వచ్చిన లీజు విధానం అత్యవసర అవసరాలను తక్షణమే తీర్చడానికి సహాయపడుతుంది.

సొంతంగా ఇల్లు కొనడానికి డబ్బు దాచుకుంటూ.. ఈలోగా అద్దె ఇంట్లో ఉండటం ఎలాంటిదో ఇదీ అలాంటిదే. 2020లో వాస్తవాధీన రేఖ వెంట చైనా బలగాలను మోహరించి, 20 మంది భారత సైనికుల మరణానికి కారణమైన ఘర్షణకు దిగినప్పుడు, హిందూ మహాసముద్రంలో చైనా కదలికలను కనిపెట్టడానికి సీ గార్డియన్లను లీజుకు తీసుకోవడమే భారత నావికాదళానికి అత్యంత వేగవంతమైన మార్గంగా మారింది.

నేరుగా కొనుగోలు చేయడం కంటే లీజుకు ప్రాధాన్యం ఇవ్వడానికి మరొక కారణం నిర్వహణ, మరమ్మత్తు బాధ్యతలను సరఫరాదారుకే అప్పగించవచ్చు. ఉదాహరణకు, సెప్టెంబర్ 2024లో లీజుకు తీసుకున్న రెండు సీ గార్డియన్లలో ఒకటి సాంకేతిక లోపం వల్ల సముద్రంలో పడిపోగా.. జనరల్ అటామిక్స్ సంస్థ ఎలాంటి అదనపు రుసుము లేకుండా ప్రత్యామ్నాయంగా మరొక డ్రోన్‌ను అందించింది.

**సముద్ర రక్షకుడు**

నిఘా, గూఢచర్యం సామర్థ్యాల విషయానికి వస్తే ఎంక్యూ-9బీ శ్రేణి డ్రోన్‌లకు దాదాపు సాటిలేదని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఉపగ్రహ సమాచారాన్ని ఉపయోగించుకుంటూ ఎంక్యూ-9బీ డ్రోన్‌లు తమ గ్రౌండ్ స్టేషన్‌లకు దూరంలో చాలా ఎత్తులో సుదీర్ఘకాలం పనిచేయగలవు. కొన్ని కాన్ఫిగరేషన్‌లలో ఈ డ్రోన్‌లు 30 గంటలకు పైగా గాలిలో ఉండగలవు. ఇవి అనేక రకాల సెన్సార్లు, రాడార్లు, ఇతర సమాచార సేకరణ పేలోడ్‌లను మోసుకెళ్తాయని జనరల్ అటామిక్స్ చెబుతోంది.

పౌర విమానయానంతో అనుసంధానం దీనికి మరో ప్రత్యేకత. సిద్ధాంతపరంగా ఈ డ్రోన్‌లు ఒక సాధారణ విమానాశ్రయం నుంచి టేకాఫ్ తీసుకుని, చుట్టుపక్కల గగనతలాన్ని పూర్తిగా నియంత్రించాల్సిన అవసరం లేకుండానే పౌర విమాన రాకపోకల మధ్య ఎగరగలవు.

సీ గార్డియన్ అనేది విశాలమైన సముద్ర ప్రాంతాలను పర్యవేక్షించడానికి అనేక సెన్సార్లతో ప్రత్యేకంగా రూపొందించిన మోడల్. జలాంతర్గాములను గుర్తించి, వాటి జాడను కనిపెట్టగల సామర్థ్యాన్ని కలిగి ఉండేలా సీ గార్డియన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. మానవరహిత విమానాల విషయంలో ఇది చాలా అరుదైన విషయం. ఇది సముద్రంలోని ఒక ప్రాంతాన్ని గమనిస్తూ, ఒక నౌకను అనుసరిస్తూ లేదా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ముప్పులను పర్యవేక్షిస్తూ గంటల తరబడి గాలిలో ఎగురుతుంది.

**మళ్లీ రెండు ఎందుకు?**

భారత్ వాస్తవంగా కొనుగోలు చేసిన కొత్త డ్రోన్లు వచ్చేంత వరకు వాటిని నడపడంలో నౌకాదళానికి ఉన్న అనుభవాన్ని పరిరక్షించడం, కొనసాగించడం, విస్తరించడమే ఈ కొత్త లీజు లక్ష్యం. ఆగస్టు 2026లో సంతకం చేసిన 30 నెలల లీజు 2029 ప్రారంభం వరకు కొనసాగుతుంది. సరిగ్గా అదే సమయంలో 31 స్కై, సీ గార్డియన్‌ల డెలివరీలు ప్రారంభమవుతాయని భావిస్తున్నారు.







# భగ్గుమన్న బీఆర్ఎస్...

(2వ పేజీ తరువాయి)



దొంతి మాధవరెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు.

**కన్నీటిపర్యంతమైన పెద్ది స్వప్న**

నల్లబెల్లిలోని మాజీ ఎమ్మెల్యే సతీమణి పెద్ది స్వప్న . విగ్రహం కూల్చివేతను చూసి ఆమె తీవ్ర భావోద్వేగానికి లోనై కన్నీటిపర్యంతమయ్యారు. "నా భర్త మరణించి కుటుంబమంతా తీవ్ర విషాదంలో ఉంటే, ఆ బాధ నుండి తేరుకోక ముందే ఇలా అర్ధరాత్రి విగ్రహాన్ని కూల్చివేయడం అత్యంత దారుణం" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "తెల్లవారేసరికి సుమారు 1,200 మంది పోలీసులు మా ఇంటి చుట్టూ అష్టదిగ్బంధం చేశారు. కనీసం పాలు, కూరగాయలు కూడా మా ఇంటికి రాకుండా అడ్డుకుని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు అని అన్నారు. "స్థానిక ఎమ్మెల్యే అమెరికా పర్యటనలో ఉన్నప్పుడే విగ్రహాన్ని కూల్చాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆయన పుట్టినరోజు కానుకగా అధికారులు అర్ధరాత్రి ఈ విగ్రహాన్ని కూల్చివేశి ఎమ్మెల్యేకు కానుకగా ఇచ్చారని పేర్కొన్నారు."

**ప్రభుత్వ తీరుపై ప్రశ్నలు**

"ఒక ప్రైవేట్ స్థలంలో విగ్రహం ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏమిటి? నా భర్త అంతిమయాత్రకు లక్షలాది మంది తరలివస్తే, నాటి వర్షాన్ని కూడా లెక్క చేయకుండా అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించిన పోలీసులు, అధికారులే ఈ రోజు అర్ధరాత్రి విగ్రహాన్ని ఎలా కూల్చేస్తారు? దీనిపై ప్రజలకు సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు.

ప్రస్తుతం నర్సంపేట నియోజకవర్గవ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. నల్లబెల్లిలో బి ఆర్ ఎస్ అభిమానులు యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి పెద్ది విగ్రహం కూల్చివేసిన చోటే మళ్లీ పున ప్రతిష్టించాలని లేనిచో ఇక్కనుండి దూకుతామని హెచ్చరించారు

# భూమి లేనివారికి ఎకరం భూమి

(2వ పేజీ తరువాయి)

కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూమి పంపిణీ చేయాల్సిన అవసరం ఉందని.. పేదలకు భూమిపై హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇక.. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల పేరుతో ముందుగా అసైన్డ్ భూములనే తీసుకుంటున్నారని కవిత ఆరోపించారు. సుమారు 30 వేల అసైన్డ్ భూములను ప్రభుత్వం లాక్కుందని విమర్శించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పేదల అసైన్డ్ భూములపై వారికి యాజమాన్య హక్కులు కల్పించాలని కవిత డిమాండ్ చేశారు. పేదల భూములను లాక్కుంటే చూస్తూ ఊరుకోబోమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి భూమిని కేవలం వాణిజ్య లావాదేవీగా చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో కూడా పేదలకు భూమి పంపిణీ జరిగిందని.. ఆ తర్వాత ఆ ప్రక్రియ నిలిచిపోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆధీనంలోని భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయడం సాధ్యమేనని కవిత తేల్చి చెప్పారు.

# 8 మంది కూలీలు మృతి

(2వ పేజీ తరువాయి)

జిల్లాకు చెందిన పలువురు కూలీలు గ్వాలియర్‌లో వరి నాట్లు వేసే పనులకు వెళ్లారు. పనులు పూర్తి చేసుకున్న అనంతరం పికప్ వాహనంలో తమ స్వగ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. ఛిమ్కా గ్రామం సమీపంలోకి చేరుకున్న సమయంలో హైవేపై పశువులు అడ్డుగా రావడంతో వాటిని తప్పించేందుకు డ్రైవర్ ప్రయత్నించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

ఈ క్రమంలో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. పికప్ వాహనం అదుపుతప్పి రహదారిపై రాంగ్ రూట్‌లోకి వెళ్లడంతో ఎదురుగా వస్తున్న డంపర్ ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ధాటికి పికప్ వాహనం పూర్తిగా ధ్వంసమైపోయింది. వాహనంలో ప్రయాణిస్తున్న పలువురు కూలీలు అందులోనే చిక్కుకుపోయారు. 8 మంది మృతిచెందగా, అనేకమంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక బృందాలు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. తీవ్రంగా గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

ప్రమాదంపై గోహద్ చౌరహా పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి రామ్‌నరేష్ యాదవ్ వివరాలు వెల్లడించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. మృతుల కుటుంబాలకు సమాచారం అందించి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించే ప్రక్రియ చేపట్టారు. ఈ ఘటనతో కూలీల స్వగ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# పారిశుధ్య నిర్వహణపై అధ్యయనం..

## బల్దియాలో ఎం.ఎస్. స్వామినాథన్ పరిశోధనా సంస్థ బృందం పర్యటన - బల్దియా కమిషనర్‌తో సమావేశమైన బృందం



**మట్టెవాడ, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుధ్య నిర్వహణ, వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, ప్రాసెసింగ్ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు ఎం.ఎస్. స్వామినాథన్ పరిశోధనా సంస్థ (ఎంఎస్ఎస్ఆర్ఎఫ్) -- చెన్నై బృందం రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పర్యటించింది. ఈ సందర్భంగా బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ టి.వెంకన్నతో ఎంఎస్ఎస్ఆర్ఎఫ్ బృందం సమావేశమైంది. నగరంలో అమలవుతున్న పారిశుధ్య నిర్వహణ విధానాలు, ఇంటింటి నుంచి వ్యర్థాల సేకరణ, తడి--పొడి వ్యర్థాల వేరు సేకరణ, స్వచ్ఛ ఆటోల నిర్వహణ, పారిశుధ్య సిబ్బంది విధులు, వ్యర్థాల ప్రాసెసింగ్ తదితర అంశాలపై కమిషనర్‌తో బృంద సభ్యులు చర్చించారు. అనంతరం బల్దియా శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో సమావేశమై డివిజన్ల వారీగా పారిశుధ్య పనుల నిర్వహణ, సిబ్బంది విధులు, వ్యర్థాల సేకరణలో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి శానిటరీ జవాన్లతో సమావేశమై క్షేత్రస్థాయిలో వారి విధుల నిర్వహణ, ఇంటింటి వ్యర్థాల సేకరణ, పారిశుధ్య పనుల్లో ఎదురవుతున్న సవాళ్లు, ప్రజల నుంచి అందుతున్న సహకారం తదితర అంశాలపై ఎంఎస్ఎస్ఆర్ఎఫ్ బృందం వివరాలు సేకరించింది. అనంతరం బల్దియా స్వచ్ఛ ఆటో డ్రైవర్లతో బాలసముద్రం ప్రాంతంలో సమావేశమై ఇంటింటి నుంచి వ్యర్థాల సేకరణ, తడి--పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, రోజువారీ రూట్ల నిర్వహణ తదితర అంశాలపై చర్చించింది. అదే విధంగా కంపోస్టింగ్, బయోమెథనేషన్ యూనిట్ సిబ్బందితో సమావేశమై సేంద్రియ వ్యర్థాల సేకరణ, కంపోస్టింగ్, బయోమెథనేషన్ ప్రక్రియ, యూనిట్ల నిర్వహణ తదితర అంశాలను బృందం తెలుసుకుంది. మొదటి రోజు పర్యటనలో భాగంగా నక్కలగుట్టలోని డిఆర్.సిని కూడా ఎంఎస్ఎస్ఆర్ఎఫ్ బృందం సందర్శించి అక్కడి కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పరిశీలిం చింది. ఎం.ఎస్. స్వామినాథన్ పరిశోధనా సంస్థ--చెన్నై బృందం రెండు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు నగరంలోని వివిధ స్థాయిల్లో పారిశుధ్య నిర్వహణతో సంబంధం ఉన్న అధికారులు, సిబ్బందితో ప్రత్యక్షంగా సమావేశమై వారి అనుభవాలు, సమస్యలు, సూచనలను తెలుసుకుంది. బుధవారం కూడా బల్దియా పరిధిలోని వివిధ ప్రాంతాలను సందర్శించి క్షేత్రస్థాయి అధ్యయనం కొనసాగించనుంది. సమావేశంలో ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్ కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేందర్, సూపరింటెండెంట్ బాకం సంతోష్, డిప్యూటీ ఇంజనీర్ స్పందన తదితరులు పాల్గొన్నారు.




## కాకతీయ కళాతోరణాన్ని ఫ్లెక్సీలతో కప్పివేయడం దారుణం

### అధికారుల నిర్లక్ష్యంపై బీజేపీ నాయకులు ఆగ్రహం



**నర్సంపేట, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు సిటీ సెంటర్‌లో కాకతీయుల కళా వైభవానికి ప్రతీకగా నిలిచే కాకతీయ కళాతోరణం కనపడకుండా రాజకీయ నాయకులు ఫ్లెక్సీలు కట్టడం శోచనీయమని వరంగల్ జిల్లా బీజేపీ ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తోరణం ప్రాధాన్యతను దెబ్బతీస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని, దీనికి ఎవరు అనుమతి ఇచ్చారో సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. చారిత్రక వారసత్వ సంపదను రాజకీయ ప్రచారాలకు ధ్వజంగా మార్చడం సరికాదని విమర్శించారు.వెంటనే స్పందించి కళాతోరణంపై ఉన్న రాజకీయ ఫ్లెక్సీలను తొలగించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు, పురపాలక వర్గాన్ని డిమాండ్ చేశారు.

## అర్బన్ బ్యాంక్ అడ్వైజరీ కమిటీ సభ్యులకు సన్మానం



**మట్టెవాడ ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ):** వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ అడ్వైజర్ కమిటీ సభ్యులుగా నూతనంగా నియమితులైన సభ్యులను బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అడ్వైజరీ కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. బ్యాంక్ అభివృద్ధి, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడం, బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో అడ్వైజర్ కమిటీ సభ్యులు తమ అనుభవం, సలహాలు అందించాలని ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిఈఓ సత్యనారాయణ, అధికారులు, సిబ్బంది, అడ్వైజర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ జిల్లాలో ఆర్యవైశ్య కుటుంబాల సమగ్ర సర్వే

### మహాసభ అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్

**మట్టెవాడ, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ):** వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కుటుంబ సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సర్వే 20 రోజుల పాటు జరుగుతుందనీ, వరంగల్ జిల్లాలో ఆర్యవైశ్య కుటుంబ సమగ్ర సర్వే ఇప్పటికే 8 మండలాల్లో పూర్తయిందని, ఇంకా 4 మండలాలు, వరంగల్ సిటీ కూడా సోమవారం నుంచి ప్రారంభమైశీదన్నారు. ఈ సమగ్ర సర్వే ప్రధానంగా ఆర్యవైశ్యుల ఐక్యతకు దోహదపడుతుందన్నారు. ఆర్యవైశ్యుల కుటుంబాల సంఖ్య, ఎంతమంది ఆర్యవైశ్యుల జనాభా ఎంత స్పష్టంగా తెలుసుకుని మన బలాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ సర్వే ద్వారా ఎంతమంది వ్యాపారవేత్తలు, కార్మికులు, ఉద్యోగస్తులు, కూలీలు, ప్రైవేట్ జాబులు ఎవరు చేస్తారో వాళ్ళ ఆర్థిక స్థితిగతులు ఏంటో స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఆర్యవైశ్యుల్లో చాలామంది పేదలు ఉన్నారు అందుకే ఆర్థిక స్థితిగతుల మీద కూడా సర్వే చేస్తున్నామని తెలిపారు. ఆర్యవైశ్యులంతా మన ఐక్యత, మన సత్తా చాటాలంటే మన జనాభా ఎంతో తెలవాలి అందుకే సర్వే చేపడుతున్నామని మీ వద్దకు వచ్చే టీమ్ కి సహకరించి మీ పూర్తి చిరునామా, వివరాలు అందించాలని ఆర్యవైశ్య మహాసభ పక్షాన దుబ్బ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు దాచేపల్లి సీతారాం, ఓలం సదాశివుడు, చిరునోముల కృష్ణమూర్తి, అనంతుల వీరేందర్, సోమ అశోక్, చిన్నాల సురేష్, ఐత మురళి, శంకర్ గోపాల్, పాల సత్యనారాయణ నిరంజన్ పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో ఉపాధ్యాయురాలికి ఆరు నెలల జైలు

### రూ.13 లక్షల చెక్ బౌన్స్ కేసులో శిక్ష

### కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సంచలన తీర్పు

### బాకీ మొత్తం చెల్లించకుంటే మరో నెల రోజుల అదనపు శిక్ష

**కోదాడ, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** రూ.13 లక్షల చెక్ బౌన్స్ కేసులో నిందితురాలైన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సుంకర (గోపతి) నాగేంద్రమ్మకు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ, కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె0.భవ్య మంగళవారం తీర్పు వెలువరించారు. కేసు వివరాల ప్రకారం.. కోదాడ పట్టణానికి చెందిన ఒక్కవంతుల మట్టపల్లి రావు వద్ద నాగేంద్రమ్మ తన కుటుంబ అవసరాల నిమిత్తం రూ.13 లక్షలు అప్పుగా తీసుకున్నారు.ఆ అప్పు తీర్చే క్రమంలో ఆమె బాధితుడికి చెక్ ఇవ్వగా, దానిని బ్యాంకులో జమ చేసినప్పుడు ఖాతాలో తగినంత నగదు లేకపోవడంతో అది తిరస్కరణకు గురైంది. దీంతో బాధితుడు తన న్యాయవాది బెల్లంకొండ గోవర్ధన్ ద్వారా లీగల్ నోటీసు పంపినా, నిందితురాలి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో నాగేంద్రమ్మకు ఆరు నెలల జైలు శిక్ష విధించారు. బాకీ మొత్తాన్ని చెల్లించని పక్షంలో, అదనంగా మరో నెల రోజుల పాటు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని జడ్జి తన తీర్పులో పేర్కొన్నారు. ఈ కేసులో ఫిర్యాదుదారుని తరఫున న్యాయవాది బెల్లంకొండ గోవర్ధన్ వాదనలు వినిపించారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు

### వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అర్చన చేయించిన మాజీ కౌన్సిలర్ తిరుమల సదానందం



**నర్సంపేట, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి జన్మదినం సందర్భంగా.. 18వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వారి పేరిట ఆలయ పూజారి చేత అర్చన చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. .భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా ఆ భగవంతుడు వారికి శక్తిని ఇవ్వాలని నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత ముందుకు వెళ్లాలని, అదేవిధంగా ఎమ్మెల్యే సహకారంతో 18వ వార్డు అభివృద్ధి పనులు తొందరగా పూర్తి కావాలని కోరుకున్నారు కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ లక్కర్స్ రమేష్, 18వ వార్డు అధ్యక్షులు బీట్ల మనోహర్,వార్డు ప్రధాన కార్యదర్శి దేవోజు హేమంత్, ఉపాధ్యక్షులు నకినబోయిన మహేష్,యూత్ అధ్యక్షులు బత్తుల కిట్టు, పొగాకు సాంబయ్య,పడాల పురుషోత్తం, నల్లెడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్పణపల్లిలో 'పులి' కలకలం..





**కేసముద్రం, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని అర్పణపల్లి గ్రామ పరిసరాల్లో 'పులి' సంచరిస్తోందంటూ నిన్న వెలువడిన సమాచారం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో అటవీశాఖ అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. అక్కడ లభ్యమైన కాలి ముద్రలు ప్రాథమికంగా 'అడవి పిల్లి' అడుగుజాడలను పోలి ఉన్నప్పటికీ.. ఖచ్చితంగా అదే జంతువు అని ఇప్పుడే నిర్ధారించలేమని అధికారులు స్పష్టం చేశారు.

### అసలేం జరిగిందంటే..?

గ్రామ పరిధిలోని కంపార్ట్‌మెంట్ 1134 లో గల భూమి గంధం శ్రీనివాస్ (వార్డు నెంబర్) భూమిని గండికోట కుమార్ కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. పొలంలో కోతుల బెడదను నివారించడానికి కుమార్ ప్రతిరోజు అక్కడ ఒక కుక్కను కట్టేస్తుంటాడు. నిన్న సాయంత్రం 5:30పీఎం గంటల ప్రాంతంలో రోజులాగే కుక్కను విప్పడానికి వెళ్లిన కుమార్.. అక్కడ ఒక వన్యప్రాణిని చూసి అది పులి అయి ఉంటుందని భావించాడు. ఈ సమాచారంతో గ్రామస్థులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.

> **పాదముద్రలపై అటవీశాఖ తనిఖీలు!**
>
> **ఎఫ్ ఆర్ ఓ, బి. సురేష్ ఆదేశాల మేరకు తనిఖీ**
>
> **ఆందోళన వద్దు.. ప్రజలకు అటవీశాఖ భరోసా**

### రంగంలోకి అటవీశాఖ.. నిశిత పరిశీలన


సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ అధికారులు స్పందించారు. బి.యాకూబ్, ఎం.నరేందర్ నేతృత్వంలోని సిబ్బంది మంగళవారం ఉదయమే ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులు రాజు, ఉపలయ్య, సూరయ్య, గ్రామస్తులు వార్డు నెంబర్ గంధం శ్రీనివాస్, ముజాహిద్, గండికోట కుమార్‌లతో కలిసి అటవీ ప్రాంతాన్ని, పొలాల గట్లను జల్లెడ పట్టారు. ఈ క్రమంలో పొలంలో పడిన వన్యప్రాణి కాలి ముద్రలను అధికారులు నిశితంగా పరిశీలించి, ప్రతి కోణంలోనూ ఫోటోలు తీసుకున్నారు.

### ల్యాబ్ టెస్ట్ తర్వాతే తుది నిర్ధారణ..అధికారులు.

ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అటవీ అధికారులు మాట్లాడుతూ ఈ పాదముద్రలు చూడటానికి అడవి పిల్లి అడుగుల వలె ఉన్నాయి. కానీ, ఖచ్చితంగా అదే జంతువు అని ఇప్పుడే తేల్చి చెప్పలేము. ఈ పాదముద్రల ఫోటోలను, లభ్యమైన ఆధారాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళాం. పై అధికారులు వీటిని ల్యాబ్ టెస్ట్ చేయించి, అది ఏ జంతువు అనే దానిపై పూర్తి స్పష్టత ఇస్తారు. ఆ తుది నివేదిక రాగానే గ్రామ ప్రజలకు స్వయంగా పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు.

## నాగసుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి విరాళం

### గీసుకొండ శ్రీమంతుడు పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ



**గీసుకొండ, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ జిల్లా, గీసుకొండ మండలం, ఊకల్ హవేలి గ్రామంలోని సుప్రసిద్ధ, మహిమాన్వితమైన శ్రీనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయంలో మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం, గీసుకొండ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు, రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మినారాయణ గారు ఒక లక్షా నూట పదహారు రూపాయల విరాళాన్ని, దేవాలయ చైర్మన్ తిమ్మాపురం రాజేశ్వర్ రావు గారికి అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయం ప్రధాన అర్చకులు శ్రీమాన్ సముద్రాల సుదర్శనాచార్యులు, గ్రామ సర్పంచ్ కక్కెర్ల సుభాష్, ఎన్పిడిసియల్ డిడి మల్లికార్జున్, గీసుకొండ వాస్తవ్యులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ, నేతాజీ సర్వీస్ టీం వ్యవస్థాపకుడు మొగసాని శంకర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.23

## పాకాల నుండి సాగునీరు అందించాలి

### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** పాఖాల సరస్సు నుండి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కోరారు. వెంటనే సానుకూలంగా స్పందించి నీటిని విడుదల చేయాలని నీటి పారుదల శాఖ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, నర్సంపేట నియోజకవర్గంలోని పాఖాల సరస్సు ద్వారా ఆయకట్టు రైతులకు కాలువల ద్వారా వెంటనే సాగునీరు విడుదల చేయాలని నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ని విడుదల చేయాలని మంగళవారం రోజు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఎలినినో ప్రభావంతో సాగునీటి వనరులలో నీటిని నిల్వ ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అయినప్పటికీ పాఖాల ఆయకట్టు రైతులు దాదాపు 9 వేల ఎకరాలకు పైగా ఇప్పటికే నాట్లు వేశారని, దీంతో నాట్లు ఎండిపోయే పరిస్థితి పొంచి ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం పాఖాల సరస్సులో ఉన్న నీటిని కాలువల ద్వారా సాగునీరు అందించి పంటలను కాపాడాలని, పూర్తి వివరాలతో ఎమ్మెల్యే విన్నవించారు. స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ కి వెంటనే నీటిని విడుదల చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.

## భద్రకాళి బండ్‌పై ఎలక్ట్రిక్ వెహికిల్ ప్రారంభం..



**మట్టెవాడ, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ నగరంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి దేవస్థానం పరిధిలో భద్రకాళి చెరువు సుందరీకరణ లో భాగంగా నిర్మించిన భద్రకాళి బండ్‌పై సందర్శకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వెహికిల్‌ను వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, కమిషనర్ టి.వెంకన్న, కుడా అధికారులు కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కుడా ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి చెరువు సుందరీకరణతో వరంగల్ నగరానికి మరింత అందం చేకూరిందని తెలిపారు. భద్రకాళి బండ్‌పై సందర్శకులను ఆకట్టుకునేలా సరికొత్త రూపురేఖలతో వివిధ అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. భక్తులు, నగరవాసులు, పర్యాటకులు ప్రశాంత మైన వాతావరణంలో బండ్‌పై విహరిస్తూ చెరువు అందాలను వీక్షించేలా మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులు, దూరం నడవలేని వారు బండ్‌పై సులభంగా సందర్శించేందుకు ఎలక్ట్రిక్ వెహికిల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. భద్రకాళి దేవస్థానం, భద్రకా ళి చెరువు పరిసరాలను సమగ్రంగా అభి వృద్ధి చేసి ఆధ్యాత్మికతతో పాటు పర్యాటక ఆకర్షణకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, కుడా, సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు. సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు భద్రకాళి బండ్‌ను వరంగల్ నగరంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు. భద్రకాళి చెరువు సుందరీకరణలో భాగంగా బండ్‌పై పచ్చదనం, నడక మార్గాలు, సందర్శకులకు అనుకూలమైన వసతులు, ఆహ్లాదకరమైన పరిసరాల ఏర్పాటుతో పాటు అవస రమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని అధికారులు తెలిపారు. భవిష్యత్‌లో సందర్శకుల రద్దీకి అనుగుణంగా మరిన్ని సౌకర్యాలను అందుబాటు లోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కుడా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తి గురుకుల పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**మహబూబాబాద్, ఆగస్ట్ 18 (పీపుల్స్ డైరీ) :** మంగళవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, డైనింగ్ హాల్, వంటశాల మరియు విద్యార్థుల వసతి గదులను స్వయంగా పరిశీలించారు.తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలను, అభ్యాసన స్థాయిలను పరిశీలించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సమయానికి నాణ్యమైన, రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. తాగునీటి శుద్ధి ప్లాంట్, పరిసరాల పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థుల ఆరోగ్య విషయంలో ఎలాంటి అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని, విద్యార్థులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే స్థానిక వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి వైద్యం అందించాలని అన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్

ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.భోజనం చేస్తూ విద్యార్థులతో కలెక్టర్ ఆత్మీయంగా ముచ్చటించారు. నిత్యం అందుతున్న ఆహార నాణ్యత, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, హాస్టల్ వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మెనూ ప్రకారం నిర్ణీత సమయానికి వేడివేడిగా, నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని వంటశాల, డైనింగ్ హాల్, తాగునీటి ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆహార తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన దినుసులు మాత్రమే ఉపయోగించాలని అన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటూ శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి శిరీష, ప్రిన్సిపాల్ జయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## దళిత విలేఖరిపై దాడి చేయడం సరైనది కాదు

**చిట్యాల, ఆగస్టు18 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండల ఆర్ బీన్యూస్ ఛానల్ రిపోర్టర్ పుల్ల రవితేజ పై దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ కొత్తూరి రవీందర్ సామాజిక ఉద్యమకారుడు ఎలుకటి రాజయ్య మాదిగలు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాధితుడు రవితేజ ను మంగళవారం వారు కలిసి పరామర్శించారు. దళిత విలేఖరి ని అతని ఇంటికి వెళ్లి తీవ్రంగా కొట్టడం సరైనది కాదు అని ఆరోపించారు. దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రసిటీ కేసు మరియు హత్యాయత్నం కేసు నమోదు చేయాలని రిమాండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. లేనియెడల కలిసి వచ్చిన అన్ని సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్ మాదిగ భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**శాయంపేట, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** ఇటీవల మండలంలోని మాందారి పేట గ్రామానికి చెందిన జువాచి సతీష్ ప్రమాదవశాత్తు లారీ ఆక్సిడెంట్‌లో చనిపోయాడు. తనతో పాటు చదువుకున్న 2006 -2007 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కి చెందిన తన స్నేహితులు 50 వేల ఆర్థిక సహాయం చేసి పోస్ట్ ఆఫీస్‌లో జావాజీ సతీష్ కూతురుపై ఫిక్స్ డిపాజిట్ చేసి బాండు అందించినారు ఇక ముందు కూడా సతీష్ కుటుంబానికి ఏ ఆపద వచ్చినా ముందుంటామని భరోసా ఇచ్చినారు. ఇందులో తాటికొండ వెంకటేష్ ,జూలూరు క్రాంతి కుమార్, తాటికొండ ప్రదీప్, లోకలబోయిన తిరుపతి ,చందనాల సునీల్, కొమ్ముల సంతోష్, నిమ్మల రాజకుమార్ ,తక్కల కర్ణాకర్, బొట్టు రత్నాకర్ ,జంగిలి రాజేష్ ,కొమ్ముల ప్రశాంత్, కందగట్ల ప్రకాష్, లక్కర్స్ నరేష్ ,అప్పని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాళీ గోటికి కూడా సరిపోడు చల్లా ధర్మారెడ్డి



**ఆత్మకూర్, ఆగష్టు 18(పీపుల్స్ డైరీ) :** అభివృద్ధికి నోచుకోని పరకాల నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేసేందుకు కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చి పనులను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కాదు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాలి గోటికి కూడా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సరిపోవని సీఎం పై నోరు జారితే తరిమికొడుతాం బిడ్డ అంటూ పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ హెచ్చరించారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చెరువులో మట్టి దొంగతనం, ప్రభుత్వ భూముల కబ్జాలు,గుట్టలు మింగిన ఘనత నీది అని మండిపడ్డారు. మచ్చలేని నాయకుడు నీతి నిజాయితీకి మారుపేరైన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి అర్హత నీకు లేవని మాదాసి శ్రీధర్ అన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పరకాల నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ ప్రభుత్వా న్ని ఆదరించాలని హితవ పలికారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తనుగుల సందీప్, ముట్టి సతీష్, మనగాని తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పిట్టల రాజకుమార్,కడబోయిన రాజ్ కుమార్,మహ్మద్ కరీం దూరిశెట్టి శ్రవణ్,జక్కుల ప్రశాంత్,గ్రామ యూత్ అధ్యక్షుడు కుక్కల రమేష్, వైనాల శ్యామ్,జంగా కిషోర్, రితీష్,రాజేష్ తదితర యూత్ నాయకులు పాల్గొన్నారు.

## విలేఖరిపై దాడి దుర్మార్గమైన చర్య



**చిట్యాల, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండల ఆర్‌బి న్యూస్ విలేఖరి పుల్ల రవితేజ పై ఆదివారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి అతనిపై అతని కుటుంబం పై విచక్షణ రహితంగా దాడి చేసి ఇంట్లో ఉన్న సామాగ్రిని ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని చిట్యాల మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాట్రేవుల ఐలన్న క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసే జర్నలిస్టులపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. వృత్తిలో భాగంగా వార్తలు సేకరించి ప్రజలకు అందించడమే జర్నలిజం కర్తవ్యం అని అన్నారు. అలాంటి జర్నలిస్టులపై దాడి చేసి ఇబ్బందులు చేయడం సరికాదని ఇలాంటి భౌతిక దాడులు చేయడం అమానుషమన్నారు. దాడి చేసిన దుండగులను గుర్తించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి కట్కూరి రమేష్ రాజశేఖర్ సంపత్ రాజేందర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## నార్లాపూర్ పీఎస్‌లో ఆకస్మిక తనిఖీ

### సిసి కెమెరాలను ప్రారంభించిన ములుగు డి ఎస్ పిరవీందర్



**గోవిందరావుపేట, ఆగస్టు18( పీపుల్స్ డైరీ) :** తాడ్వాయి మండల పరిధి నార్లాపూర్ పోలీస్ స్టేషన్ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ములుగు డిఎస్పి రవీందర్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. అనంతరశీ డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ, రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఎస్సై కమలాకర్‌కు సూచించారు, స్టేషన్ కు వచ్చే బాధితులకు సమస్యలను తెలుసుకుని పరిష్కార దశగా పనిచేయాలని అన్నారు, గంజాయి వంటి మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండేలా, యువతకు విద్యార్థులకు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్టేషన్ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్ ఐ సూచనలు చేశారు. నేను సైతం కార్యక్రమంలో భాగంగా, గ్రామంలో ఏర్పాటుసీసీ కెమెరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పసర పసర సీఐ దయాకర్, స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బోనాల పండుగపై రాజకీయాలు తగదు

### మున్సిపాలిటీ పాలకవర్గానికి బోనాల నిర్వహణతో ఎలాంటి సంబంధం లేదు



**కేసముద్రం, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** బోనాల పండుగను రాజకీయాలకు వేదికగా మార్చడం తగదని 5వ, 6వ వార్డుల కౌన్సిలర్లు పాయిరాల శరత్ యాదవ్, పురం రాజమణి రమేష్ అన్నారు. ఈ నెల 16న 5వ, 6వ వార్డుల్లో నిర్వహించిన ముత్యాలమ్మ తల్లి బోనాల కార్యక్రమాలకు మున్సిపాలిటీ పాలకవర్గా నికి ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు. ఈ బోనాల పండుగను తమ సొంత నిధులతో నిర్వహించామని కౌన్సిలర్లు తెలిపారు. ప్రజాప్రతినిధు లు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు కలిసి భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో ముత్యాలమ్మ తల్లి బోనాలను నిర్వహించుకున్నారని పేర్కొన్నారు.అయితే చైర్మన్ తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం బోనాల పండుగపై అనవసర రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. పండుగ పేరుతో రాజకీయ వివాదాలు సృష్టించడం సరికాదని కౌన్సిలర్లు పాయిరాల శరత్ యాదవ్, పురం రాజమణి రమేష్ పేర్కొన్నారు.

## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత

### ఎంఈఓ లింగాల కుమారస్వామి



**మొగుళ్లపల్లి, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఎంఈఓ లింగాల కుమారస్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కోసం యూనిఫాంలతో పాటు బూట్లు, సాక్సులు తదితర విద్యా సామగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ లింగాల కుమారస్వామి మాట్లాడుతూ. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా కిట్లు, యూనిఫాంలు, బూట్లు వంటి సౌకర్యాలు విద్యార్థుల చదువుకు మరింత ప్రోత్సాహాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులకు బూట్లను సకాలంలో పంపిణీ చేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి విద్యార్థికి చేరవేయాలని ఎంఈఓ ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్, పసునూటి రాము, నాగరాజు, రవీందర్, ఎంఆర్సి సిబ్బంది వేణు, చంద్రమౌళి, అనిల్ కుమార్, రాజయ్య, రాము, రమేష్, పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు రవి పటేల్



**భూపాలపల్లి (మొగుళ్ళపల్లి) ఆగష్టు 18(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ గడ్డపై అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం, సామాజిక సమానత్వం కోసం, ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు, బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రవి పటేల్ మీడియాతో మాట్లాడుతూ. సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి యూవతకు ఆదర్శం. కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, తెలంగాణలో సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహోన్నత యోధుడు అని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ బహుజనుల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతాం” అని రవి పటేల్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని పాపన్న గౌడ్‌కు నివాళులు అర్పించారు.


## దోపిడీ వ్యవస్థ మీద తిరుగబడ్డ వీర కెరటం పాపన్న గౌడ్

### గౌడసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని శ్రీహరి గౌడ్



**మొగుళ్లపల్లి ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. జయంతి వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు బత్తిని శ్రీహరి గౌడ్ ఘనంగా నిర్వహించారు ఆయన మాట్లాడుతూ. రాజ్యాధికారం కోసం పోరాడి సింహాసనం అధిష్టించిన బహుజన సింహం. అగ్రవర్ణ దోపిడి వ్యవస్థ మీద తిరుగుబాటు చేసిన దైర్యశాలి.17 వ శతాబ్దిలోనే తెలంగాణ గడ్డ మీద పోరు విత్తనాలు నాటిన విప్లవ కారుడు. తెలంగాణ పౌరుశమును పోత పోసుకున్న గౌడ్ సాబ్ సర్వాయి పాపన్న. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుత జనగాం జిల్లా రఘునాథ పల్లి మండలం ఖిలాశాపూర్‌లో 1650 ఆగస్టు 18న వీరు జన్మించారు. ప్రజల కోసం పోరుబాట పట్టారు. బహుజన వర్గాల కులాలను ఏకం చేశాడని అన్నారు. భూపాలపల్లి గౌడ సంఘం జిల్లా నాయకులు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ జన్మించిన జనగామ జిల్లాకి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలి. ప్రతీ జిల్లాల్లో కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలి. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ మాదారపు లింగయ్య, శ్రీనివాస్, రమేష్, రాజు, శ్రీనివాస్, సాయి, రాము పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు కృషి చేయాలి



**గణపురం, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** బడుగు, బలహీన, బహుజన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు యెషబోయిన సాంబయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆకుల సుభాష్ ముదిరాజ్ మాట్లాడుతూ... పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఉద్యమాలకు ఊపిరిగా, పోరాటాలకు మార్గదర్శిగా పాపన్న గౌడ్ నిలిచారని సుభాష్ ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు యెషబోయిన సాంబయ్య యాదవ్, జిల్లా గౌరవ అధ్యక్షులు దేవరుప్పుల మధుస్వామి, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరీ రవీందర్, యాదవ్ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పెరబోయిన రాజయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు బుర్ర రమేష్ గౌడ్, జిల్లా కోశాధికారి పసునూటి శంకర్, అంబేద్కర్ యువజన నాయకులు కుక్కముడి బాబు, అల్లం స్వామి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో ఘనంగా పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**గణపురం, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం గణపురం కల్లుగీత సహకార సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గౌడ్ సంఘం అధ్యక్షుడు మార్క మొగిలి గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని శివశంకర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటను జయించి బహుజన చక్రవర్తిగా చరిత్రలో నిలిచారని అన్నారు. సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం పాపన్న సాగించిన పోరాటం నేటి తరానికి ఆదర్శమన్నారు. పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సబ్బండ వర్గాలు ఒకే తాటిపై నడవాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బహుజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అరెల్లి కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు గుర్రం సదానందం గౌడ్, కారోబార్ మాజీ సొసైటీ అధ్యక్షులు ఆరెల్లి రాజు గౌడ్, బూర రాజగోపాల్ గౌడ్, గౌడ సంఘం సీనియర్ నాయకులు నాయకపు నరసింహ, రాములు గౌడ్, మాదాసు అర్జున్ గౌడ్, మార్క శ్రీనివాస్ గౌడ్, రామ చందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఏన్కూరు, ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు.. ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి వెంగళరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో కలెక్టరేట్ ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సమస్యల సాధన కోసం దశల వారీగా మండల,జిల్లా రాష్ట్రస్థాయిలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. చివరిగా చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని చెప్పారు.పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ డి ఏ లను హెల్త్ కార్డులను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గరిక శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి పి నరసయ్య, టి వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో ఉద్దీపకము-3 పుస్తకాల ఆవిష్కరణ



**కరకగూడెం, ఆగష్టు 18 (పీపుల్స్ డైరీ) :** కరకగూడెం మండలంలోని బాలుర ఆశ్రమ పాఠశాలల్లో ఉద్దీపకము-3 పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏటీడిఓఎస్. రాధమ్మ హాజరై పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో 11 గ్రామపంచాయతీల సర్పంచులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. 1 నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు అందించే ఈ పుస్తకాలు 60 రోజుల పాటు కొనసాగుతాయి. గుణాత్మక విద్యను అందించడం, విద్యార్థుల్లో చదివే అలవాటును పెంపొందించడమే ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చెన్నూరులో పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**మంచిర్యాల జిల్లా ఆగస్టు 18(పీపుల్స్ డైరీ) :** చెన్నూర్ పట్టణంలో గీత పారిశ్రామిక సంఘం, గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు, నాయకులు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఒక కల్లు మండపం వద్ద జరిగిన చిన్న గొడవ కారణంతో, పరాయి పాలన మరియు మొఘల్ ఆధిపత్యం, పన్నుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించిన మహనీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఖిలాషాపూర్ కోట నుండి గోల్కొండ కోట వరకు అనేక కోటలను కైవసం చేసుకుని బహుజనుల, గౌడ కులస్తుల శక్తిని చాటిన పాపన్న గౌడ్ జీవితం తెలంగాణ వాసులకు, గీత కార్మికులకు ఎంతో ఆదర్శదాయకమని పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన పోరాట స్ఫూర్తితో ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు గౌడ కులస్తులందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సంఘం నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ వర్కర్ల సమ్మె



**ఏన్కూరు, ఆగష్టు 18 (పీపుల్స్ డైరీ) :** గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏన్కూరు మండల గ్రామ పంచాయతీ వర్కర్ల సంఘం ఆధ్వర్యంలో రెండు రోజుల సమ్మె చేపట్టారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట వర్కర్లు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గ్రామ పంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, నెలకు రూ.25 వేల వేతనం చెల్లించాలని కోరుతూ ఎంపీడీవో భాగ్యశ్రీకి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె కాలాన్ని పొడిగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్లు గాంధీ, బిక్షమయ్య, తాతా కృష్ణమోహన్, రాములు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొటోకాల్ ఉల్లంఘనపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**కరకగూడెం, ఆగష్టు 18 (పీపుల్స్ డైరీ) :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నవోదయ విద్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన వ్యవహారంపై తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేబోయిన వెంకటనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ జాతీయ జెండా ఎగురవేయడానికి ఏ ప్రోటోకాల్ ప్రకారం అనుమతి ఇచ్చారు. ఏ అధికారిక ఉత్తర్వుల ఆధారంగా ఈ అవకాశం కల్పించారు అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# తొగర్రాయిలో ఎమ్మెల్యే దొంతి దిష్టిబొమ్మ దహనం

### విగ్రహం కూల్చివేతపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన - నియోజకవర్గవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు

**నర్సంపేట, ఆగష్టు 18 (పీపుల్స్ డైరీ) :** దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్మించిన నిర్మాణాన్ని కూల్చివేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. తొగర్రాయిలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ దివంగత నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం కూల్చివేతను తీవ్రంగా ఖండించారు. ప్రజా సేవ చేసిన దివంగత నేతను అవమానించేలా వ్యవహరించడం సరికాదన్నారు. విగ్రహం కూల్చివేతకు నిరసనగా నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డికి ప్రజల్లో ఉన్న ఆదరణను అడ్డుకోలేరని, ఆయన సేవల



ను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మలపల్లి మహేందర్, బొల్లం అనిల్, పొగాకు ప్రేమ్ కుమార్, బుక్క సునీల్, హనుమకొండ అనిల్, అన్న లక్ష్మణ్, రాసరాజు, గొర్రె రాంబాబు, పెంతల మహేష్, పెంతల గణేష్, అమ్మిరెడ్డి



రాజు, జట్టబోయిన రాజు, తుమ్మలపల్లి శ్రీనివాస్, కస్తూరి రాజు, హనుమకొండ బాబు చిలువేరు సుమన్, హనుమకొండ ప్రభాకర్, హర్షం చిరంజీవి, చిలువేరు రాజేశ్వరరావు హన్మకొండ అనిల్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలుప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ తొలగింపుపై సిపిఐ ఆగ్రహం



**నల్లబెల్లి, ఆగస్ట్ 18(పీపుల్స్ డైరీ) :** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని నర్సంపేట మెడికల్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసే అంశంపై ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు వ్యవహరించిన తీరు తీవ్ర ఆక్షేపణీయమని సిపిఐ వరంగల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి విమర్శించారు. మండల కేంద్రమైన నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్రను ఎవరూ విస్మరించలేనిదని కుమారస్వామి గుర్తుచేశారు. ఆయన అకాల మరణం చెందిన సమయంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి తెలియకుండానే ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిందని, ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు అభినందించారని చెప్పారు. అయితే, మెడికల్ కళాశాల వద్ద విగ్రహ ఏర్పాటుకు బిఆర్ఎస్ నాయకులు అనుమతులు తీసుకోకపోయినా, లేదా స్థానిక మున్సిపల్ అధికారులకు ఎవరైనా ఫిర్యాదు చేసినా చట్టపరమైన నిబంధనల ప్రకారం ముందస్తు నోటీసులు జారీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. భూవివాదాలు ఉంటే న్యాయస్థానాల ద్వారా పరిష్కరించుకోవాలి తప్ప, రాత్రికి రాత్రే గద్దెను తొలగించి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను నిర్బంధించడం సమర్థనీయం కాదన్నారు. పెద్ది అంత్యక్రియలను అధికార పూర్వకంగా నిర్వహించి గౌరవించిన ప్రభుత్వం, మున్సిపల్ అధికారుల తొందరపాటు చర్యల వల్ల తన హుందాతనాన్ని మసకబార్చుకుందని వ్యాఖ్యానించారు. విగ్రహ తొలగింపునకు ముందు కుటుంబ సభ్యులకు లేదా పార్టీ నాయకత్వానికి నోటీసులు ఎందుకు ఇవ్వలేదో అధికారులు, ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ వివాదంపై ఇరుపక్షాలు సంయమనంతో వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పరికి కోర్నేలు, సహాయ కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నాగెల్లి శ్రీనివాస్, నాయకులు సామాల రాజు, మనుగొండ సూర్య, పవన్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో ఉద్రిక్తత..

### పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించిన అధికారులు

**నర్సంపేట, ఆగస్ట్ 18 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ జిల్లాలోని నర్సంపేటలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. సోమవారం రాత్రికి రాత్రే మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి (గ్రావసనఱ రాబఋుతీంష్ట్రుఱ =వసనఎ) విగ్రహాన్ని అధికారులు తొలగించినట్లు తెలుస్తోంది. నర్సంపేట మెడికల్ కాలేజీ వద్ద ఇటీవలే ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం ఏర్పాటుకు అనుమతి లేదని మున్సిపల్ అధికారులు తెలిపారు. పోలీస్ బలగాలా పహారా మధ్య పెద్ది విగ్రహాన్ని తొలగించారు. మీడియాను పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించిన స్థలం వద్దకు వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి జన్మదినం రోజే విగ్రహం తొలగించడంపై చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు, కాంగ్రెస్ నేతల విగ్రహాల దగ్గర పోలీసులు మోహరించారు.

# సంక్షేమ పథకాలను యధావిధిగా కొనసాగించాలి

### ప్లకార్డులతో బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో నిరసన, రాస్తారోకో





**కరకగూడెం, ఆగష్టు 18 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వకుండా ఉండటం కాకుండా కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ పథకాలను రద్దు చేయాలని చూస్తే ఊరుకోమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య ప్రభుత్వంపై మండిపడ్డారు. మంగళవారం కరకగూడెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్లకార్డులతో నిరసన,రాస్తారోకో నిర్వహించారు.అనంతరం స్థానిక తాహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలు కేసీఆర్ కి మంచి పేరు వస్తుందన్న చెడు ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వ తొలగించాలని కుట్రపూరిత చర్యని పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని,ఆగియిపోయిన చెక్కులను కూడా తక్షణమే చెల్లించాలని తాహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.పేద ప్రజల సంక్షేమానికి సంబంధించిన ఏ పథకాలను కూడా ఆపవద్దని హెచ్చరించారు.ప్రజల వైపు నిరంతరం బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొమరం విజయ,పాయం కృష్ణవేణి,పోలెబోయిన రాణి,వట్టం సందీప్, మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు పోగు వెంకటేశ్వర్లు,మండల నాయకులు బైరిశెట్టి చిరంజీవి, కరకగూడెం మాజీ సర్పంచ్ ఊకె రామనాథం, సారా సాంబయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మండల ఇంచార్జి ఎంపీఓగా షేక్ ఖాదర్‌మీయా

**ఏన్కూరు, ఆగష్టు 18 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండలం ఇంచార్జి ఎంపీఓగా షేక్ ఖాదర్‌మీయా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గంగుల నాచారం గ్రామాల్లో గ్రేడ్-2 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు.ఇక్కడ ఎంపీఓగా పనిచేసిన జీవీఎస్ నారాయణకు ఎంపీడీవోగా పదోన్నతి రావడంతో ఆయన స్థానంలో షేక్ ఖాదర్‌మీయాను ఇంచార్జిగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ తన విధి నిర్వహణ మండల అభివృద్ధికి, ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడేలా సమర్థవంతంగా పనిచేస్తానని తెలిపారు.

## తీజ్ సంబురాల్లో బాల్య నాయక్‌తండా

### తీగలవేణి సర్పంచ్, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా తీజ్ వేడుకలు

**గూడూరు, ఆగష్టు 18 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తీగలవేణి గ్రామ పరిధిలోని బాల్య నాయక్‌తండాలో తీజ్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గిరిజన సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలకు అద్దం పట్టేలా నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. తీగలవేణి గ్రామ సర్పంచ్ ధరావత్ రాజు, ఉపసర్పంచ్ జాటోత్ శోభ నాగేందర్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.తీజ్ పండుగ సందర్భంగా మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బుట్టల్లో మొలకలను పెంచి, వాటిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా తీజ్ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ వేడుకలను జరుపుకున్నారు. రంగురంగుల సంప్రదాయ దుస్తుల్లో యువతులు, మహిళలు తండా వీధుల్లో సందడి చేయడంతో బాల్య నాయక్‌తండా పండుగ శోభను సంతరించుకుంది.

### సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీక

తీజ్ వేడుకలు కేవలం పండుగగా కాకుండా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను భావితరాలకు అందించే గొప్ప వేదికగా నిలుస్తున్నాయి. పెద్దలు పాటించిన సంప్రదాయాలను నేటి యువతరం కొనసాగిస్తూ వేడుకల్లో పాల్గొనడం ఆకట్టుకుంది. తీజ్ పాటలు, సంప్రదాయ నృత్యాలు, మహిళల ఉత్సాహంతో తండాలో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.



### మహిళల సందడితో కళకళ

తండాలోని మహిళలు, యువతులు ఒకే చోట చేరి తీజ్ పాటలు పాడుతూ నృత్యాలు చేయడంతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది. చిన్నారులు సైతం సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని అలరించారు. మహిళల కోలాటాలు, పాటలు, నృత్యాలతో తండా మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.తీజ్ పండుగను ప్రతి సంవత్సరం సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహిస్తూ గిరిజన సంస్కృతిని కాపాడుతున్నామని స్థానికులు తెలిపారు. తమ ఆచారాలు, సంప్రదాయాల ప్రాధాన్యతను యువతరానికి తెలియజేయడమే వేడుకల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తీగలవేణి గ్రామ సర్పంచ్ ధరావత్ రాజు, ఉపసర్పంచ్ జాటోత్ శోభ నాగేందర్‌తో పాటు వార్డు సభ్యులు భూక్యా లక్ష్మా, జాటోత్ మంగీలాల్, ధరావత్ నాయక్, భూక్యా బాల పాల్గొన్నారు. మహిళలు ధరావత్ వసంత, శ్వేత, మణి, అశ్విని, సంజన, నందిని, సౌజన్య, ప్రియదర్శిని తండావాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీజ్ వేడుకలను విజయవంతం చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com